ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
శనివారం 24, జూన్ 2023 16 పేజీలు

## బీఆర్ఎస్‌లో లేరనే మువ్వాపై కక్ష సాధింపు చర్యలు




2లో...

రైతుల కోసం చేసిన సంక్షేమ కార్యక్రమాలన్నింటిలోనూ అక్రమాలు జరిగాయని తప్పుడు కేసులు బనాయింపు

-కోర్టు నుంచి స్టే వచ్చిన ఇంకో రకమైన తప్పుడు కేసుల్లో ఇరికించాలనే ధోరణి

-తీరు మార్చుకోకపోతే రాబోవు రోజుల్లో పరాభవం

-123వ మహాజన సభలో ప్రస్తుత చైర్మన్, ప్రభుత్వానికి డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య హెచ్చరిక



2లో..

## కొత్త కారాయిగూడెంలో.. దారుణం

### ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య

- తల్లికి అనారోగ్యమే కారణమా..?
- అనాదగా మిగిలిన కుమారుడు

**పెనుబల్లి, జూన్ 23, ప్రభాతవార్త**

తల్లి అనారోగ్యం ఆ కుటుంబానికి శాపంగా మారింది. అనారోగ్యానికి గురైన భార్యకు ఏమవుతుందో అని భర్త, కూతురు ముగ్గురు కలిసి బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండల పరిధిలోని కొత్త కారాయిగూడెం గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. శుక్రవారం ఉదయం దగ్గరలోని పొలాల తాలూకు రైతులు మృతదేహాలను గుర్తించి గ్రామస్థులకు తెలియజేయడంతో విషయం తెలిసింది.


కొత్త కారాయిగూడెం గ్రామానికి చెందిన పోట్రు వెంకట కృష్ణారావు (40), భార్య పోట్రు సుహాసిని (35), కూతురు పోట్రు అమృత (16)లు కలిసి గ్రామంలోని మామిడితోటలో ఒకే చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కొత్త కారాయిగూడెం గ్రామానికి చెందిన పోట్రు వెంకట కృష్ణారావు భార్య సుహాసినికి కొంత కాలంగా అనారోగ్యంగా ఉండటంతో మందులు వాడుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. గురువారం ఉదయం భార్య, కూతురితో కలిసి

## డబ్బులివ్వండి.. దున్నుకోండి

- ఏజెన్సీ గ్రామాల్లో పోడు భూములను దున్నాలంటే డబ్బులు కట్టాల్సిందే
- హుకుం జారీ చేస్తున్న అటవీ అధికారి భర్త
- ట్రాక్టర్ యజమానులు డబ్బులిస్తేనే ఎంట్రీ
- ఆందోళనలో బంగారుచెలక రైతులు
- అడుగడుగునా అడ్డుపడుతున్న వ్యక్తిపై నో యాక్షన్
- ట్రాక్టర్ల యజమానులతో ఫోన్లలో డీలింగ్
- అటవీ అధికారి భర్త తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఏజెన్సీ పోడు రైతులు
- చోద్యం చూస్తున్న జిల్లా అటవీ అధికారులు

**లక్ష్మీదేవిపల్లి, ప్రభాతవార్త:**

"వ్యవసాయ సీజన్ స్టార్ట్ అయింది... రైతులందరూ తమ పొలం పనుల్లో బిజీ అయ్యారు... తొలకరి వర్షాలు కురుస్తుండటంతో ఇక పొలాలు దున్నించుకొని పత్తి ఇతర పంటలు వేసుకునేందుకు సమాయత్తమవుతున్న తరుణంలో అటవీ అధికారి భర్త అందిన కాడికి దండుకోవాలని దురాలోచనతో అనధికారికంగా హుకుం జారీ చేస్తున్నారు. సదరు అటవీ అధికారికి డబ్బులు ఇస్తేనే మీ పొలాలు దున్నించుకోవాని చెప్తున్నారని... ప్రతీ ఒక్కరూ ఖచ్చితంగా డబ్బులు ఇస్తేనే ఈ సారి పంటలు వేసుకోవాలని చెప్తున్నారని... ట్రాక్టర్ల యజమానులు కూడా ట్రాక్టర్‌కు రూ.8 వేల చొప్పున



2లో..



2లో...

## ఉచిత న్యాయ సేవలను సమర్థవంతంగా అందించాలి

లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ప్రారంభంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బిఎస్.జగ్జీవన్



16లో...

## దరఖాస్తుదారులు అభ్యంతరాలను తెలపండి

-ఐటిడీఏ పీవో గౌతమ్‌పోట్రు



16లో...

## పోషకాహార లోపాన్ని అధిగమిస్తేనే సంపూర్ణ ఆరోగ్యం

జాతీయ పోషకాహార సంస్థ డిప్యూటీ డైరెక్టర్ డా.జే.శ్రీనివాసరావు

# దారుణం

**(మొదటి పేజీ తరువాయి..)**

కృష్ణా జిల్లా, తిరువూరు వెళ్ళారని, పొద్దు పోయేంత వరకు రాకపోవడంతో కుమారుడు కార్తీక్ తిరువూరు వెళ్ళి వచ్చారని తెలిపారు. రాత్రి మొత్తం ఇంటికి తిరిగి రాకపోవడంతో శుక్రవారం ఉదయం గ్రామస్థులు గాలింపు చేపట్టగా ఈ నేపథ్యంలో గ్రామ శివారున గల మామిడి తోటలో ఉరేసుకుని ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మృతులు తిరువూరు వెళ్ళి తమ వెంట పీటలు, తాళ్ళు, కూల్‌డ్రింక్స్‌తో సహా తీసుకువచ్చి బలవనర్మణానికి పాల్పడ్డటంతో గ్రామస్థులు కంట నీరు పెట్టుకున్నారు. కుమారుడు కార్తీక్ బెంగుళూరులో బీటెక్ పూర్తయిందని తెలిపారు. తల్లి సుహాసిని అనారోగ్యానికి గురవ్వడం మూలంగానే ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారని, ఎటువంటి ఆర్థిక సమస్యలు కాని, కుటుంబ కలహాలు కాని లేవని గ్రామస్థులు తెలిపారు.

సంఘటనా స్థలాన్ని వియం. బంజర్ రూరల్ సిఐ హనూక్, ఎస్ఐ సూరజ్ సందర్శించి మృతదేహాలను పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాలను తరలించి కేసు నమోదు చేసుకున్నారు.

# డబ్బులివ్వండి... దున్నుకోండి...

**(మొదటి పేజీ తరువాయి..)**

డబ్బులు కట్టిన తర్వాతనే పొలాల్లోకి దిగాలంటూ ఆదేశాలు ఇస్తున్నారు... తొలకరి ప్రారంభమై పంటలకు పెట్టుబడులు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో అటవీ అధికారి భర్త ఆగడాలతో తాము మరింతగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామంటూ మారుమూల ఏజెన్సీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు"... మేడం గారు చెప్పారంటే అది ఖచ్చితంగా జరుగుతుంది... మీరు డబ్బులు ఇవ్వకపోతే అసలు పొలాలు దున్నుకోవడానికి అనుమతి ఉండదంటూ చెప్తున్నారు. ఇది విన్న రైతులు ఆందోళనలో పడ్డారు. పోడు రైతులతో పాటు ట్రాక్టర్ల యజమానుల వద్ద నుంచి కూడా డబ్బులు గుంజాలని చూస్తున్నారు.

"అసలు ఎవడు వీడు... శవాలమీద చిల్లర ఏరుకొని బ్రతికేవాడిలా ఉన్నాడు... తన భార్య అటవీ అధికారి అయితే భర్త పెత్తనం ఏంటి... అసలు భార్య ఉద్యోగం చేస్తుందా... వీడు చేస్తున్నాడా... మా భూములపై వీడి పెత్తనం ఏంటి... మేం పంటలు పండించుకోవాలా... ఇలాంటి వాడి జేబులు నింపాలా అంటూ ఏజెన్సీ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు... సదరు వ్యక్తికి ఏం పని లేకపోతే మా పొలాల్లో కూలికి వస్తే ఎంతో కొంత డబ్బులు ఇస్తాం కదా... అలా కష్టపడకుండా అప్పనంగా వచ్చే డబ్బులతో ఎన్నిరోజులు సుఖపడతాడు... అతని జల్సాలు.. సరదాలు తీర్చడానికి మేం డబ్బులు ఇవ్వాలా... ఇదేం చోద్యం... ఇంట్లో ఉద్యోగం ఒకరు చేస్తే మరొకరు లంచం తీసుకుంటారా... మేం ఆ అధికారికి భయపడాలా... ఆమె భర్తకు భయపడాలా... ఇదెక్కడైనా ఉందా... అలాంటి వాడ్ని కటకటాల్లోకి నెట్టాలి... అడుక్కుతినే వాడైనా సరే తాను కష్టపడి అడుక్కొని హాయిగా తింటాడు... ఇలా రైతులను పీక్కుంటూ తినే రాబందువు లాంటి వాడ్ని ఏమనో కూడా తెలియడం లేదంటూ మండల రైతులు దుమ్మెత్తిపోస్తున్నారు."**- డబ్బులివ్వండి... దున్నుకోండి...**

"హలో... మేడం గారు చెప్పారు... మీరు పొలాలు దున్నుకోవాలంటే డబ్బులు ఇవ్వక తప్పదు... అలాగే ట్రాక్టర్ల యజమానులు కూడా రూ.8 వేల చొప్పున ఇస్తున్నారు. మీరు కూడా ఇవ్వక తప్పదు. లేదంటే మీ పొలాలు దున్నడానికి అనుమతి ఇవ్వం అంటూ బంగారుచెలక రైతులను, ట్రాక్టర్ల యజమానుల వద్ద నుంచి ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నాడు ఓ అటవీ అధికారి భర్త. అతనే ఫోన్‌లో సంప్రదింపులు జరిపి ఇప్పటి వరకు ఎందుకు డబ్బులు ఇవ్వలేదు, బంగారు చెలక ప్రాంతంలో ఎంత మంది ట్రాక్టర్ల యజమానులు ఉన్నారు వారి ఫోన్ నంబర్లు, ఏయే సమయాల్లో ఎన్ని ఎకరాలు పొలం దున్నుతున్నారనే సమాచారం తెలుసుకొని వారి ఇళ్లకు వెళ్లి మరి దర్జాగా వసూలు చేస్తున్నాడు.

**- ఆందోళనలో బంగారుచెలక పోడు రైతులు**

మండలంలోని మారుమూల ఏజెన్సీ గ్రామమైన బంగారుచెలక పరిసర ప్రాంతాల్లో పట్టా భూములతో పాటు పోడు రైతులు కూడా ఉన్నారు. గిరిజన రైతులు పోడు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం పోడు రైతులకు పట్టాలు ఇవ్వడానికి సన్నద్ధమవుతుంటే మరోవైపు అటవీ అధికారి భర్త భయభ్రాంతులకు గురి చేయడం ఏంటంటూ రైతులు ఆగ్రహావేషాలు వ్యక్తం చేస్తున్నారు. భార్య ఉద్యోగం చేస్తే భర్తకేం పని.. అయితే అలాంటి అధికారిని సస్పెండ్ చేయండి... లేదా ఆమె భర్తపై కేసు నమోదు చేయండి అంటూ రైతులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇదంతా సదరు అధికారికి తెలిసే జరుగుతుందా... లేదా ఆమె భర్త లంచాలకు అలవాటు పడి డబ్బులు దండుకోవాలని చూస్తున్నాడా... లేదా ఆ అధికారే వెనక ఉండి నడిపిస్తున్నాడా అంటూ రైతులు చెప్తున్నారు. ఏకంగా ఓ రైతు వద్ద నుంచి నాలుగు ఎకరాలకు రూ.1.50 లక్షలు డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. కేవలం పోడు భూములనే కాదు పట్టా భూములు దున్నుకోవాలన్నా తమకు డబ్బులు ఇవ్వాల్సిందే అంటూ చెప్పడం మరీ విడ్డూరంగా ఉందంటూ చెప్తున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని మండల రైతులు కోరుతున్నారు.

# ఉచిత న్యాయ సేవలను సమర్ధవంతంగా అందించాలి



**ఖమ్మం, జూన్ 23, ప్రభాతవార్త:**

ఉచిత న్యాయ సేవలను సమర్ధవంతంగా అందించాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బిఎస్.జగ్జీవన్ కుమార్ పిలుపునిచ్చారు. క్రిమినల్ కేసుల్లో ఉచిత న్యాయ సేవ అందించడానికిగాన ఏర్పాటు చేసిన నూతన వ్యవస్థ "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం" ను జిల్లా కోర్టు ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన గదులను సీనియర్ న్యాయవాదులతో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. అంతకు ముందు తెలంగాణ హైకోర్టులో నిర్వహించిన 17 జిల్లాల లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కార్యాలయాలను హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ,జస్టిస్ పి. నవీన్‌రావు, జస్టిస్ బి. విజయసేనారెడ్డిలు ప్రారంభించగా, 17 జిల్లాలో ఆయా జిల్లాల న్యాయమూర్తులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని న్యాయసేవాసదన్ సమావేశ మందిరంలో దృశ్య మాధ్యమం ద్వారా న్యాయమూర్తులు, న్యాయవాదులు వీక్షించారు. ఖమ్మంలో డిఫెన్స్ కౌన్సిల్‌గా నియమితులైన న్యాయవాదులు ఎం హన్మంతరావు, ఎం.వలరాజు, టి. శ్రీనులను న్యాయమూర్తి అభినందించారు. ఈ సందర్భంగా న్యాయసేవా సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా మాట్లాడుతూ ఇదివరకు ప్రతి మెజిస్ట్రేట్ కోర్టులో న్యాయసేవలు అందించిన ఉచిత న్యాయ సహాయ న్యాయవాదులకు బదులుగా ఈ డిఫెన్స్ న్యాయవాదులు ఖమ్మంలోని అన్ని క్రిమినల్ కోర్టులలో అవసరమైన మరియు అర్హులైన ముద్దాయిలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎం.అర్చన కుమారి, డి.రాంప్రసాదరావు, కె. ఆశారాణి, కె. దీప, వి. మాధవి, ఆర్. శాంతిలత, టి. గోపికా నాగా శ్రావ్య, సీనియర్ న్యాయవాదులు జహీర్ అలీ, పోట్ల మాధరావు, ఎం. మురళీధర్‌రావు, హెచ్.రామారావు, వి. కృష్ణమూర్తి, ఎం.నిరంజన్‌రడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దిరిశాల కృష్ణారావు, బార్ కార్యవర్గం మాదిరాజు లక్ష్మీనారాయణ, మన్నెపల్లి బసవయ్య, విజయ రాఘవ, జె. ప్రవీణ్‌కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కృష్ణమోహన్, శంకర్, జిల్లా కోర్టు పరిపాలనాధికారి ఎ. సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి మూడు దశాబ్దాల ప్రస్థానం

## ఘనంగా ఆవిర్భావ వేడుకలు




**ఖమ్మం విద్యావిభాగం, జూన్ 23, ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంలోగల త్రివేణి పాఠశాల ఆవిర్భావ దినోత్సవాన్ని విద్యార్థులు, అధ్యాపక బృంధం శుక్రవారం కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ త్రివేణి 30 ఏళ్ల ప్రస్థానంలో అనేక మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించేలా తీర్చి దిద్దిందని తెలిపారు. విద్య, క్రీడలు, పలు సాంస్కృతిక అంశాలలో విద్యార్థులను ఉన్నతులుగా తయారు చేసిందన్నారు. విద్యా సంస్థ ప్రారంభమై నేటికి నేటికి 30 ఏళ్లు పూర్తి చేసుకొని 31వ సంవత్సరంలోకి అడుగిడిందని సంతోషం వ్యక్తం చేశారు. చదువుతోపాటు విద్యార్థులకు క్రమ శిక్షణతో నడుచుకునే విధంగా ఉపాధ్యాయులు, అధ్యాపక బృంధం కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపలన స్వప్న, ముస్తఫా, అశోక్, క్యాంపస్ ఇంచార్జి చార్లెస్, సందీప్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో లేరనే మువ్వాపై కక్ష సాధింపు చర్యలు

**ఖమ్మం, ప్రభాతవార్త**

బీఆర్ఎస్ పార్టీలో లేరనే దురుదేశ్యంతో మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయబాబుపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య పేర్కొన్నారు. డిసిసిబి 123వ మహాజన సభ సందర్భంగా శుక్రవారం ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో ర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2005 నుంచి డిసిసిబి పాలకవర్గంలో పనిచేస్తూ వస్తున్నాను. కానీ 2020 ఫిబ్రవరిలో ఏర్పాటు అయిన ప్రస్తుత పాలకవర్గం పని తీరు బ్యాంకుల ప్రతిష్ట దెబ్బతీసే విధంగా ఉంది. 2013 నుంఇ 2018 వరకు డిసిసిబి చైర్మన్‌గా మువ్వా విజయబాబు కొనసాగిన సమయంలో నేను కూడా డైరెక్టర్‌గా ఉన్నాను. అప్పుడు జరిగిన అన్ని నిర్ణయాలు బోర్డు యొక్క ఆమోదంతోనే జరిగాయి. ఈ సమంయంలో నూతన బ్యాంకులను ఏర్పాటు చేయడం. డిపాజిట్లను రెట్టింపు చేయించడం, రైతులకు సహాయకారిగా ఉండాలనే సదుద్ధేశ్యంతో రైతు సంక్షేమ నిధి ఏర్పాటు చేయడం,చనిపోయిన రైతు కుటుంబానికి తక్షన సాయంగా రూ. 10 వేలు అందజేయడం, అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలనే ఉద్ధేశ్యంతో రైతుల కోసం ప్రత్యేకంగా ఆసుపత్రిని నిర్మించడం లాంటగి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరగింది. కానీ వీటన్నింటిని పక్కనబెట్టి కొంత మందికి అక్రమ పద్ధతిలో రుణాలు ఇవ్వడం జరిగిందని పేర్కొంటూ మువ్వాపై అక్రమ కేసులు పెట్టారు. వాస్తవానికి బోర్డు పాలసీలను మాత్రమే నిర్ణయిస్తుంది. ఆ పాలసీలకు అనుగుణంగా అధికారులు, సిబ్బంది పనిచేయాల్సి ఉంటుంది. 21 మంది అక్రమంగా రుణాలు పొందిన మాట వాస్తవమే అయినపపటికి అందులో చైర్మన్ తప్పిదం కానీ, పాలకవర్గం తప్పిదం కానీ ఏమి ఉండదు. కేవలం బ్యాంకు డాక్యుమెంట్లు, షూరిటీలు తదితర అంశాలను పరిశీలించి రుణాలు మంజూరు చేయడంలో కీలకంగా వ్యవహరించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. కాఈన వారు చేసిన తప్పిదాన్ని కూడా మువ్వాపై నెట్టే ప్రయత్నం చేస్తూ కేసులు పెట్టారు. ఈ నేపథ్యంలో చట్ట ప్రకారం మువ్వా కోర్టుకు వెళ్లి స్టే పొందటం జరిగింది. అయినప్పటికి ఇంకో రకమైన తప్పుడు కేసుల్లో ఇరికించాలనే ధోరణితో కేసును సిఐడికి బదిలీ చేశారు. నూతన బ్రాంచ్‌లు ఏర్పాట్ల, గోద్రేజ్ కంపెనీ లాకర్లుట ఏర్పాటు చేయడం, కాలానికి అనుగుణంగా కంప్యూటరైజేషన్‌తో బ్యాంకులను అభివృద్ధి పథంలో నిబంధనల ప్రకారం తీసుకెళ్లినా వీటిల్లోనూ తప్పిదాలు జరిగాయని పేర్కొంటూ అస్సలు సంబంధమే లేని వ్యక్తులను ఇందులో భాగస్వాములను చేసి వారి ద్వారా మువ్వాపై తప్పుడు కేసులు పెట్టిఇంచి అరెస్టు చేయిచే ప్రయత్నం ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది. వాస్తవానికి బ్యాంకుకు సంబంధించిన ఏ కార్యక్రమం జరిగిన దానిలో బోర్డు ఆమోదం ఉంటుంది. దాంతో పాటు ప్రతి సంవత్సం ఆడిట్ కూడా ఉంటుంది. కానీ అవేమీ పట్టనట్లుగా తమ ప్రభుత్వానికి మేమంతా వ్యతిరేకంగా ఉన్నామనే దురుద్దేశ్యంతో మువ్వాపై అక్రమ కేసులను బనాయించి అరెస్టు చేయించే ప్రయత్నం జరుగుతుంది. అదే విధంగా నాన్ అగ్రికల్చర్ నుండి డైరెక్టర్గఆ కొనసాగుతున్న మేకల మల్లిబాబుయాదవ్‌కు అన్ని అర్హతలు ఉన్నప్పటికి అనర్హత వేటు వేస్తూ నోటీసులు జారీ చేయడం ఎంత వరకరు సమంజసం. ఇందుకు సంబంధించి కూడా ట్రిబ్యునల్‌కు వెళ్లి స్టే తీసుకోవడం జరిగింది. రిజర్వ్ బ్యాంకు నిబంధనల మేరకు కొనసాగుతున్న డిసిసిబి బ్యాంకు ప్రతిష్ట రాష్ట్ర ప్రభుత్వం అనైతిక చర్యల వల్ల దిగజారుతుంది. ఇప్పటికే ఈ బ్యాంకు ద్వారా జిల్లాలో లక్షా 30 వేల మందికి పైగా రుణాలు పొంది ఉన్నారు. రూ. 1100 కోట్లకు డిపాజిట్ చేయబడి ఉంది. కానీ ప్రస్తుత చైర్మన్ ప్రభుత్వ చర్యల వల్ల బ్యాంకు ప్రతిష్ట దిగజారే అవకాశం ఉంది. డిపాజిట్లు కూడా కోల్పోయే అవకాశం ఉంది. ఈ రకమైన ధోరణిని మానుకోకపోతే రాబోయే రోజుల్లో మా ప్రభుత్వం వస్తుంది. దానిని ఆసరాగా చేసుకొని మీ పైన కూడా ఇదే రకమైన ధోరణిని మేము అవలంభించాల్సి వస్తుందని ప్రస్తుత చైర్మన్, రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ తుళ్లూరి బ్రహ్మయ్య తన ప్రసంగాన్ని ముగించారు.

# శ్రీఆత్మారాముని దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీఆత్మారామచంద్రస్వామి వారి ఆలయ ఎండోమెంట్ నూతన కమిటీ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. దేవాలయ కార్యనిర్వహక అధికారి జీ.సుధాకర్, దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ ఈ.వెంకటేశ్వర్లు, నూతన కమిటీతో ప్రమాణం చేయించారు. ఆలయ నూతన కమిటీ చైర్మన్‌గా గోర్సా అశోక్, సభ్యులుగా కెల్లా శేఖర్, కుప్పిలి చిట్టిబాబు, ఉబ్బా నర్సింహారావు, కొర్సా రాజు, జిలకర ఉదయకుమారి, కంచర్ల స్వరూప, ప్రమాణం చేశారు. దేవాలయ నూతన చైర్మన్‌గా ఎంపికైన జీ.అశోక్, సభ్యులు మాట్లాడుతూ .. ఆత్మారాముని దేవాలయ అధివృద్ధికి తన వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, తునికి కామేష్, దామెర్ల శ్రీనివాసరావు, మోతుకూరి శ్రీకాంత్, సంతరపల్లి వెంకటేశ్వరరావు, జిలకర్ర గంగరాజు, జెట్టి రామకృష్ణ, జుంజురి జైసింహా, గోర్సా లక్ష్మణరావు, సింగరయ్యరెడ్డి, విశ్వేశ్వరరావు, మోహన్‌రావు, శ్రీరాములు, దుమ్ముగూడెం గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఎంపి ఉత్తమ్‌పై అసత్య ప్రచారాలు చేస్తే తీవ్ర పరిమాణాలు - జుట్టుకొండ సత్యనారాయణ

*గరిడేపల్లి, జూన్ 23, ప్రభాతవార్త*

ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై ఎవరైనా అసత్య ప్రచారాలు చేపడితే తీవ్ర పరిమాణాలుంటాయని కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జుట్టుకొండ సత్యనారాయణ హెచ్చరించారు. గరిడేపల్లిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు ఎవరైనా రాజకీయపరమైన తప్పుడు ప్రచారాలు చేస నట్లయితే సహించేదిలేదన్నారు. ఇటువంటి అసత్య ప్రచారాలు చేపట్టే వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉన్నత ఉద్యోగం వదిలి కాంగ్రెస్‌పార్టీ సిద్ధాంతాలు నచ్చి కాంగ్రెస్ పార్టీకి, గాంధీ కుటుంబానికి వీర విధేయుడైన ఉత్తమ్ కుమార్‌రెడ్డి పై అసత్య ప్రచారాలు మానుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిమాణాలు ఎదుర్కోవాల్సి వస్తుంద ని తెలిపారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యం కారణంగా బయటకు రావడం లేదని త్వరలో అన్ని వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన తెలిపారు. సమావేశంలో బాల్దూరి అంజయ్య, చిత్తలూరి వెంకటేశ్వర్లు, ముత్తినేని సురేష్, పెండెం వీరస్వామి, బాదె నర్సయ్య, కీత వెంకటేశ్వర్లు, రేఖ వెంకట నర్సయ్య, నాగులు మీరా, పలువురు ఉత్తమ్ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బిఎస్పీ

*కోదాడ టౌన్, జూన్ 23 ప్రభాతవార్త*



కోదాడ నియోజకవర్గ ప్రజల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బిఎస్పీ పార్టీ అని బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాసరావు అన్నారు. బండ లక్ష్మీపురం గ్రామంలో సబ్బండ వర్గాలకు చెందిన వడ్డెర, యాదవులు, ముస్లింలు 30 కుటుంబాల సభ్యులకు బిఎస్పీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎస్పీ పార్టీ ప్రజల తరపున పోరాడుతుంటే అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేశారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడ జరిగాయని ప్రశ్నిస్తే అధికారులు నోరు మెదపడం లేదన్నారు. అధికార పార్టీ నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాల గురించి ప్రజలకు తెలియదా అని ప్రశ్నించారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో చింతల రమేష్, నూక గోపాలస్వామి యాదవ్, ఖాసిం, మునుకుంట్ల శంకర్, ఆది, కాంపాటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత

*కోదాడ రూరల్, జూన్ 23 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన కట్టెకోల పుల్లయ్యగౌడ్ తీవ్ర అనారోగ్యంతో భాదపడుతుండడంతో విషయాన్ని తెలుసుకున్న ఎన్ఆర్ఎస్ నకిరేకంటి సత్యకిరణ్–అర్చన దంపతులు నకిరేకంటి రవికాంత్ జ్ఞాపకార్థం పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం భాదిత కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి భాదితుని మందుల కోసం ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో వారి కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పందిరి ఫౌండేషన్ గౌరవ సలహాదారులు ఎస్ఎస్‌రావు, సభ్యులు రమేష్, జలంధర్, సైదా, సతీష్, నరసింహారావు, శంకర్, శ్రీను, ప్రేమ్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లన్న త్యాగాలు మరువలేనివి



*తల్లాడ, జూన్ 23, ప్రభాతవార్త*

సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు చంద్ర కృష్ణమూర్తి అలియాస్ కామ్రేడ్ ఎల్లన్న త్యాగాలు మరువలేనివని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఖమ్మం జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా అన్నారు. కామ్రేడ్ ఎల్లన్న 27వ వర్ధంతిని మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లన్న చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం నిండు ప్రాణాలను ఇవ్వటానికి కూడా వెనకాడని మహోన్నత వ్యక్తి ఎల్లన్న అని కొనియాడారు. ఆయన పోరాటాల వారసత్వాన్ని ఎత్తి పట్టుకుని ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మార్గంలో పయనిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా అన్నారుగూడెం గ్రామ నాయకులు నూకపోగు రాజరత్నం, మరియమ్మ, జి. పుల్లమ్మ, సిహెచ్. రావేలు, రాధా రాణి తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.80 లక్షల గంజాయి పట్టివేత



*ఇల్లెందు, ప్రభాతవార్త :*

ఇల్లెందు ఆబ్కారీ పోలీసులు అక్రమంగా రవాణా చేస్తున్న రూ.1.80 లక్షల విలువైన గంజాయిని పట్టుకున్నట్లు ఇల్లెందు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. వాహన తనిఖీలో భాగంగా ఇల్లెందులోని కరెంట్ ఆఫీస్ వద్ద వాహన తనిఖీ చేస్తుండగా, అనుమానాస్పద స్థితిలో రెండు ద్విచక్ర వాహనాల్లో అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్లు అనుమానం రావడంతో తనిఖీ చేయగా రెండు ద్విచక్ర వాహనాల్లో గంజాయి ఉన్నట్లు గుర్తించామన్నారు. 18 కిలోల గంజాయితో పాటు రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్స్‌ను స్వాధీనం చేసుకొని పి.రాజు, బి.సోది, ఎ.విపిన్‌కుమార్, ఎ.వినయ్‌లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. దాడుల్లో ఇల్లెందు ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## క్రీడా స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన అభినవ్

*కోదాడ రూరల్, జూన్ 23 ప్రభాతవార్త*



క్రీడా స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప క్రీడాకారుడు మేకల అభినవ్ అని పలువురు పట్టణ ప్రముఖులు పేర్కొన్నారు. శుక్రవారం మేకల అభినవ్ 33వ జయంతి సందర్భంగా పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి వారి తల్లిదండ్రులు మేకల వెంకటేశ్వర్లు, అరుణలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అభినవ్ స్ఫూర్తితో కోదాడ నుండి భావి క్రీడాకారులు చెస్‌లో రాణించాలన్నారు. కోదాడ ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపింపజేసిన అభినవ్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తవరపు పాండరంగారావు, పార సీతయ్య, వంగవీటి రామారావు, రావెళ్ల సీతారామయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, ముత్తినేని సైదేశ్వరరావు, షేక్ నయీం, చింతాబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, పంది తిరపయ్య, నామా నర్సింహారావు, బాగ్దాద్, పత్తిపాక జనార్ధన్, చందర్‌రావు, కాంపాటి శ్రీను, దొంగరి శ్రీనివాస్, గంధం పాండు, కొమరగిరి రంగారావు, నిరంజన్‌రెడ్డి, తిపిరిశెట్టి రాజు, ఉప్పగండ్ల శ్రీను, బొల్లు రాంబాబు, బొలిశెట్టి వెంకటేశ్వర్లు, క్రీడాకారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కోణార్క్‌లో రూ.2లక్షల విలువైన గంజాయి స్వాధీనం



*మధిర,జూన్23ప్రభాతవార్త*

భువనేశ్వర్ నుండి ముంబాయికి మధిర మీదుగా వెళ్తున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో మరోమారు శుక్రవారం జిఆర్‌పి పోలీసులు,ఆర్‌పిఎఫ్ పోలీస్‌లతో కలిసి ఎక్సైజ్‌సిబ్బంది నిర్వహించిన తనిఖీలలో సుమారు రూ. 2లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ కె.నాగేశ్వరరావు తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణ చర్యల నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ ద్వారా జిల్లా సరిహద్దులతో పాటు అనుమానిత ప్రాంతాలలో ముమ్మర తనిఖీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా ఒడిస్సా రాష్ట్రం నుండి ఉత్తరాంధ్ర ప్రాంతాల మీదుగా ప్రయాణించే రైళ్లను ఉపయోగించుకుని నిందితులు గంజాయిని తరలిస్తున్నారన్న విషయమై ప్రత్యేక దృష్టిసారించినట్లు ఆయన తెలిపారు. రెండురోజుల క్రితం కూడా ఇదే కోణార్క్ రైళ్ళో గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈతనిఖీలలో ఎక్సైజ్ ఎస్ఐ చంద్రశేఖర్,షార్వాణి,కానిస్టేబుల్‌లు రజాలి,గోపయ్య,రియాజ్,ముస్తఫా, జిఆర్‌పి హెచ్‌సి వేణుగోపాల్‌రెడ్డి,ఆర్‌పిఎఫ్ సిబ్బంది ఉన్నట్లు సిఐ తెలిపారు.

## రూరల్ ఎస్ఐగా విధుల్లో చేరిన రఫి

*మధిర,జూన్23ప్రభాతవార్త*



ఖమ్మంమూడోటౌన్‌లో విధులు నిర్వహిస్తున్న రఫి బదిలీపై మధిర సర్కిల్ పరిధిలోని మధిర రూరల్ ఎస్ఐగా శుక్రవారం విధుల్లో చేరారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన కె.శ్రీధర్‌కు ఉద్యోగోన్నతిపై బదిలీ అయ్యారు. విధుల్లో చేరిన ఎస్ఐ రఫికి స్టేషన్ యంత్రాంగం అభినందనలు తెలిపారు.

## విద్యుదాఘాతానికి వ్యక్తి మృతి

*పినపాక,జూన్23,ప్రభాతవార్త.*

విద్యుదాఘాతానికి వ్యక్తి మృతిచెందిన ఘటన శుక్రవారం పినపాకలో జరిగింది.కుటుంబసభ్యుల తెలిపిన వివరాల ప్రకారం కొమరం రామచంద్రమూర్తి(48)తన పొలంలో చెట్టు నరుకుతుండగా నరికిన కొమ్మలు ప్రమాదవశాత్తు ప్రక్కనేవున్న 11కెవి విద్యుత్ తీగలపై పడటంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.విషయం తెలుసుకున్న ఏడూళ్ళబయ్యారం పోలీసులు విద్యుత్‌శాఖ అధికారులతో కలసి ఘటనా స్థలానికి చేరుకొని మృతిపై ఆరా తీశారు.మృతునికి భార్య,ముగ్గురు కుమారులు వున్నారు.మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కొరకు మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## టిడిపి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిగా ఓరుగంటి ప్రభాకర్

*కోదాడ టౌన్, జూన్ 23 ప్రభాతవార్త*

తెలుగుదేశం పార్టీ కోదాడ నియోజకవర్గ ఇంచార్జిగా ఓరుగంటి ప్రభాకర్‌ను నియమిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి నియోజకవర్గంలో టిడిపిని బలోపేతం చేయాలని వారు కోరారు. ఓరుగంటి ప్రభాకర్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు అందరినీ కలుపుకుపోతానని, పార్టీ బలోపేతానికి నిరంతరం నా సహకారం అందిస్తానని తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిగా నియమించుటకు సహకరించిన టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ముత్తినేని సైదేశ్వరరావు, భయ్యా నారాయణలకు, అన్ని మండలాల కన్వీనర్లకు, వివిధ హోదాల్లో పనిచేస్తున్న నాయకులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఆగమౌతున్న అప్పలోని కుంట చెరువు

## యదేచ్ఛగా కుంటలో మట్టి తోడుతున్న దండగులు

## చోధ్యం చూస్తున్న రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు

## అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే మట్టి తవ్వకాలు



**మామునూర్ జూన్23 ప్రభాతవార్త:** బొల్లికుంట గ్రామానికి చెందిన అధికారపార్టీ మాజీ కార్పోరేటర్ భర్త ఊరిలోని కమ్యూనిటీ హాల్ నిర్మాణం పేరుతో అప్పలోని కంట చెరువును ఇష్టారీతిగా మట్టిని మొరాన్ని తోడకుని జేబులు నింపుకుంటున్నా సండందిత రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు తెలియదు అనడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇంత జరుగుతున్న గ్రామానికి చెందిన అధికారులు ఉన్నత అధకారులకు సమాచారం ఇవ్వక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో కూడా కొందరు అక్రమంగా మట్టిని తోడుకుని విక్రయించగా, మరికొందరు చెరువు హద్దులు చెరిపేసి పంట పొలాలుగా మార్చి యదేచ్ఛగా కబ్జాకు పాల్పడినా అడిగే నాథుడు లేదని గ్రామస్థులు వాపోతున్నారు. అప్పుడు ఎవరు ఏం చేశారని అనే ధీమాతో ఇప్పుడూ రాత్రి పగలు లేకుండా తవ్వకాలు చేసి సొమ్ము చేసుకుంటున్నారని ఆరపిసునతన్నారు. పరిసర ప్రాంతాల రైతులు ఇలా చెరువు అన్నాక్రాంతం అయితే పండించే పంటలకు వర్షపు నీరు ఎలా నిల్వ ఉంటాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనాదికార పనులకు ఉపయోగించిన జెసిబి టిఎస్24 3864 ను తక్షనమే సీజ్ చేయాలని, చెరువును ఆగం చేస్తున్న నిందుతులపై సంభందిత అదికారులు కఠిన చరయలు తీసుకోవాలని గ్రామస్థులు రైతులు కోరుతున్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

## జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్



**ములుగు, జూన్ 23, ప్రభాతవార్త :** రైతులకు నకిలీ విత్తనాలు మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి గౌస్ హైదర్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో విత్తన మరియు ఎరువులు, పురుగు మందుల దుకాణాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలైన విత్తనాలు ఇవ్వాలని, కొనుగోలు చేసిన ప్రతి రైతుకు అడిగినా అడగకున్నా విధిగా రశీదు ఇవ్వాలని ఆయన సూచించారు. రైతులు అడిగిన విత్తనాలు మాత్రమే ఇవ్వాలని, రైతులకు ఇష్టంలేని విత్తనాలను బలవంతంగా ఇవ్వకూడదని ఆయన తెలిపారు. రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలని, రశీదు అడిగి తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట ములుగు మండల వ్యవసాయాధికారి సంతోష్ పాల్గొన్నారు.

# యద్దేశ్చగా రేషన్ బియ్యం అక్రమ రవాణా

**ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆయా ఏజెన్సీ గ్రామంలో అక్రమ రేషన్ బియ్యం దొడ్డిదారిన వ్యాపారుల చేతిలోకి వెళ్ళిపోతుంది. కొంతమంది వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి అక్కడక్కడ ఏజెన్సీ గ్రామాలలో తమ ఏజెంట్లను పెట్టుకుని రేషన్ బియ్యం కొనుగోలు చేస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారు. తమని అడిగేవారు లేరన్న చందంగా యద్దేశ్చగా రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ నగదు పోగు చేసుకుంటున్నారు. నిరుపేదలకు అందాల్సిన రేషన్ బియ్యం దొడ్డిదారిన రైస్ మిల్లులకు వ్యాపారుల చేతిల్లోకి వెళ్లిపోతున్నాయి. వాస్తవానికి కొన్ని రేషన్ బియ్యం బస్తాలలో సన్న బియ్యం వచ్చినప్పటికి .. ఏటూరునాగారం మండలంలోని ఆయా గ్రామాలలో డీలర్‌లు మాత్రం ఆ బియ్యాన్ని పేదలకు రేషన్ సరుకుల కింద ఇవ్వకుండా అక్రమంగా అమ్ముకుంటున్నారని తెలుస్తుంది. రేషన్ బియ్యం కోసం వచ్చే వారి దగ్గర వేలిముద్రలు తీసుకుని కిలోకు రూ. 4 నుండ రూ. 6 వరకు ఇచ్చి బయట మాత్రం డీలర్ కిలోకు రూ. 40 నుండి రూ. 50 వరకు అమ్ముకుంటున్నారు. ఇలా క్వింటాకు సుమారు రూ. 4వేల నుండి రూ. 5వేల వరకు వసూళ్ళు చేస్తున్నారు. అర్ధరాత్రి సమంలో గుట్టుచప్పుడు కాకుండా రేషన్ బియ్యాన్ని ట్రాలీలలో ఆటోలలో తరలిస్తున్నట్లు సమాచారం. ఇదంతా జరుగుతుండడంతో గతంలోనే కేసులు కూడా నమోదు అయ్యాయి. అయినా తీరు మారక మరోసారి అక్రమ దందాకు తెరలేపారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి సదరు డీలర్‌లను తొలగించాలని కోరుతున్నారు. ఏటూరునాగారం మండలం కేంద్రంలోని వై. జంక్షన్ వద్ద శుక్రవారం వెంకటాపురం వైపు వెళ్తున్న ఆటో నెంబర్ టీఎస్ 25టీ 1228లో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా పోలీసు అధికారులు రెవెన్యూ అధికారుల సమక్షంలో పట్టుకున్నారు. ఆటోను పోలీసు స్టేషన్‌కు తరలించారు.

పట్టుకున్న రేషన్ బియ్యంను కాంట వేసి అట్టి బియ్యంను రేషన్ గోదాంకు అప్పగించినట్లు సదరు ఆటోను సీజ్ చేసినట్లు సమాచారం తెలుస్తుంది.



# ప్రభుత్వపాఠశాలలో సౌకర్యాలు లేక విలవిల



**కురవి, జూన్23, ప్రభాతవార్త** మండలంలోని మొద్గులగూడెం ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవెందర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మొద్గులగూడెం పాఠశాలలో గత కొన్ని సంవత్సరాల నుండి మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత నీళ్లు లేక విద్యార్థులు బయట దుకాణంలో నీళ్లు కొనుక్కోవాల్సిన దుస్థితి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దశాబ్ధి ఉత్సవాలమీద ఉన్న చిత్తశుద్ధి విద్యారంగంపై లేకపోవడం సిగ్గుచేటన్నారు. పాఠశాలలో వెంటనే మంచినీటి సౌకర్యం కల్పించాలని లేనియెడల భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే పెద్ది



**దుగ్గొండి, జూన్ 23, ప్రభాతవార్త** పార్టీ కోసం పనిచేసినా ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి కనిష్క ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం బిఆర్ఎస్ సమావేశం జరిగింది. మహ్మదాపురం మల్లిపల్లి, నాచినపల్లి, మైసంపల్లి, దేశాయిపల్లి, రేబల్లె గ్రామాల నుండి వంగేటి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో నాగేందర్ గోవిందు రవీందర్ రూపిక శ్రీనివాస్, తొగరు వెంకటేశర్లుతో పాటు పలువురు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బడుగు బలహీణ వర్గాల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి ఆసరాగా నిలుస్తున్నారన్నారు. రైతులు రెండు పంటల కోసం గోదావరి జలాలను అందిస్తున్నారన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా కేసిఆర్ చేస్తున్నాడన్నారు. గత పాలకులకంటే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. నియోజకవర్గ ప్రజల 70 ఏండ్ల సాగునీటి కళనను నిజం చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, రేవూరి సురేందర్‌రెడ్డి, గుండెకారి రంగారావు, శంకేషి కమలాకర్, మేర్గు రాంబాబు, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, నీలం పైడయ్య, జక్క అశోక్, సుకినె రాజేశ్వరరావు, తోటకూరి రాజు, శ్రీనివాస్‌గుప్తా, పిండికుమారస్వామి, మోర్తాల రాజు, బండి జగన్నాథం, మొగ్గం మహేందర్, ఇట్టబోయిన స్వామి, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, బీరం ప్రభాకర్‌రెడ్డి, తోటకూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌ఘాతంతో రెండు ఆవులు మృతి

**మరిపెడ, జూలై23, ప్రభాతవార్త** విద్యుత్‌ఘాతంతో రెండు ఆవులు మృతిచెందిన సంఘటన మండలంలోని ఎల్లంపేట శివారు సోమ్లతండాలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన భూక్య పాప, అజ్మీర సురేష్‌లకు చెందిన రెండు ఆవులు మేత కొరకు తండా సమీపంలోని బీడులోకి వెళ్లాయి. ఆవులు మేత మేస్తున్న సమయంలో కిందికి వాలి ఉన్న విద్యుత్‌వైర్లు ఆవులకు తగిలి అక్కడికక్కడే మృతిచెందాయి. వీటి విలువ సుమారు ఒక్కొదానికి రూ. 75వేలు ఉంటుందని తెలిపారు. ఒకేసారి రెండు ఆవులు మృతిచెందడంతో బాధిత కుటుంబాలు శోకసముద్రంలో మునిగిపోయాయి. వీరు పెదవారు కావడంతో ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని తండావాసులు కోరుతున్నారు.



# గ్రామంలో లక్కపురుగుల నివారణ చర్యలు చేపట్టాలి

**నెక్కొండ, జూన్ 23, ప్రభాతవార్త** నెక్కొండ మండల కేంద్రంలో ఉన్న చల్ల గోదాము నుండి వెలువడుతున్న లక్క పురుగులు స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నందున వాటి నివారణ చర్యలు వెంటనే చేపట్టాలని చల్లా శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. గ్రామంలోని అప్పల్‌రావుపేట రోడ్డులోని చల్లా గోదాములు సముదాయము నుండి లక్క పురుగులు వస్తూ గ్రామంలోని గృహాలలో షాపుల యందు భోజన పదార్థాలపై వాలుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుచున్నందున ఇట్టి లక్క పురుగుల నివారణకు తగు చర్యలు తీసుకొని లక్క పురుగులను నివారించి గ్రామ ప్రజలకు సహకరించాలని గ్రామ పంచాయతీ సర్పంచ్ యమున రంజిత్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు గ్రామ పంచాయతీ కార్యదర్శి, గోదారం ఇంచార్జి రమేష్‌రెడ్డికి నోటీసులు జారీ చేశారు. సమస్యను ఐదు



రోజుల్లో పరిష్కరిస్తామని హామి ఇచ్చారు.

# 'లిక్కర్' ఆదాయం మినహా 'ప్రొహిబిషన్'ను మరిచిన ఎక్సైజ్‌శాఖ

### - సర్కిల్ పరిధిలో గంజాయి జాడలపై దాడులేవి?- రైళ్ళలో దొరికే 'గంజాయి' నిందితుల జాడేది

మధిర,జూన్23ప్రభాతవార్త

అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతంగా ఉన్న మధిర ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్న మాదకద్రవ్యాల దందాపై నియంత్రాణ యంత్రాంగాలు నిద్దరోతున్నాయన విమర్శలున్నాయి. ప్రధానంగా సౌత్‌సెంట్రల్,నార్త్ ఈస్ట్‌తో కూడి దేశవ్యాప్త కనెక్టివిటి కలిగిన రైల్వే కారిడార్ ఉన్న ఈప్రాంతం రైల్వేతో పాటు హైవే రహదారులను కలుపుతూ అంతర్గత రోడ్డుమార్గాలు కూడా అక్రమదందాకు మార్గాన్ని సుగమం చేస్తున్నాయి. కేవలం విశ్వసనీయ సమాచారాలు ఉంటే తప్ప అక్రమార్కులకు ఈసర్కిల్‌పరిధి రాచమార్గం అనేది సుస్పష్టం. మాదకద్రవ్యాల నియంత్రణ, అక్రమమద్యం,ప్రభుత్వనిషేదిత వస్తువులపై ప్రత్యేక తనిఖీలను నిర్వహిస్తూ నియంత్రించాల్సిన ఎక్సైజ్ పోలీస్‌శాఖ కేవలం మద్యం విక్రయాల అంశాలు మినహా ఎక్కడా ఈశాఖ పరిధిలోని ఇతర విధుల నిర్వహణా బాద్యతలపై యంత్రాంగం దాడులు నిర్వహించిన దాఖలాలు కాని, కనీసం తామున్నామన్న భయాన్ని కల్పించే విధంగా చర్యలు చేపట్టిన దాఖలాలు కాని లేవంటే అతిశయోక్తి కాదేమో. శాంతిభద్రతల అంశాలపై దృష్టి సారించాల్సిన ఖాకీలు ప్రత్యేక తనిఖీల పేరుతో అడపాదడపా చేపడుతున్న చర్యలు కూడా నామామాత్రమే కావడం గమనించాల్సిన విషయం. ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో విశ్వసనీయ సమాచారాల మేరకు రైల్వే జీఆర్‌పి,ఆర్‌పిఎఫ్ నియంత్రణా పరిధిలోని రైళ్ళలో జరుగుతున్న తనిఖీలలో బాగంగా గంజాయిని స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు వాటిని తరలిస్తున్న నిందితులను అదుపులోకి తీసుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భువనేశ్వర్‌నుండి వస్తున్న ఈరైలులో అనేక ముఖ్యమైన పట్టణాలు,జంక్షన్‌ల మీదుగా ప్రయాణించి వచ్చే ఈరైలులో నిత్యం తనిఖీలు చేసే అవకాశాలు మెండుగానే ఉంటాయి. అన్ని స్టేషన్లు దాటి తెలంగాణ పరిధిలోని వచ్చిన తరువాత కేవలం మధిర సర్కిల్ పరిధిలోని సిబ్బందికి మాత్రమే ఈ గంజాయి తరలింపు ఆచూకి సమాచారం అందుతుండడం, వాటిని స్వాధీనం చేసుకుంటుండడం అభినందించదగ్గ అంశమే. అయితే ప్రస్తుతం విస్తృతంగా అందుబాటులో ఉన్న నిఘా సాంకేతిక అంశాలతో ఏప్రయాణీకుడు ఎక్కడ ఎక్కాడు, అతనివెంట ఉన్న వస్తువులు,బ్యాగులు, ఇతరత్రా విషయాలను పరిశీలిస్తే నిందితులు ఎవరా అనేది స్పష్టమయ్యే అవకాశాలున్నాయి. దీనికి అనుగునంగానే బోగీలలో ప్రయాణించే ప్రయాణీకుల లగేజీలు తనిఖీలు చేసే క్రమంలో అనుమానిత వస్తువులపై నిఘా పెట్టే ఆర్‌పిఎఫ్,జిఆర్‌పి యంత్రాంగం ఎందుకు నిందితులను గుర్తించలేకపోతుందనేది ప్రశ్నగా మారింది. రైళ్ళలో గంజాయిని స్వాధీనం చేసుకుంటున్న ఎక్సైజ్ పోలీసులు నమోదులు చేసిన కేసుల విషయంలో దర్యాప్తు పేరిట ఇంతవరకు ఎంతమందిని నిందితులుగా గుర్తించిందనేది వెల్లడించకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా మధిర సర్కిల్ పరిధిలో విచ్చలవిడిగా గంజాయికి బానిసలుగా మారిన పలువురు పెద్దఎత్తున గంజాయిని ఇతర ప్రాంతాల నుండి తీసుకువస్తున్నారన్న విషయం బహిరంగరహస్యమే. అయినా ఎక్కడా ఇంతవరకు ఎక్సైజ్ శాఖ నియంత్రణా చర్యలు చేపట్టకపోవడం, మరోపక్క తమ పరిధిలోనిది కాకున్నా లాఅండ్ ఆర్డర్ పోలీసులు కూడా ఈ అంశాన్ని పట్టించుకోకపోవడం భావిభారతపౌరులుగా ఉన్న యువత చెడువ్యసనాలకు ప్రత్యక్షంగానే బానిసలుగా మారేందుకు దోహదకారిగా మారుతున్నది.'మేడిపండు' చందంగా మధిర సర్కిల్‌లో కొనసాగుతున్న నిషేదిత మాదకద్రవ్యాలపై నియంత్రణాధికార విధినిర్వహణ బాద్యతలు కలిగిన యంత్రాంగం దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జర్నలిస్టు ఇళ్ల స్థలాలకు తహసిల్దార్‌కు వినతి

బోనకల్, ప్రభాతవార్త :

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారదిగా పనిచేస్తూ నిత్యం ప్రజా సమస్యలపై వార్తలు సేకరిస్తున్న అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం తమసిల్దార్ సిహెచ్. రమణకు జర్నలిస్టు యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు తమ్మారపు వెంకటేశ్వర్లు, టీయూడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు తేనె వెంకటేశ్వర్లు, టీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి సురభి వెంకన్నలు మాట్లాడుతూ .. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికే మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ జిల్లా కేంద్రమైన ఖమ్మంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా మండల కేంద్రాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై స్థానిక ప్రజాప్రతినిధులైన లోక్‌సభ సభ్యులు నామా నాగేశ్వరరావు, శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల



కమల్‌రాజ్‌లను కలిసి వినతిపత్రాలను అందజేయడం జరిగిందన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించే విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే మధిర డివిజన్ ప్రధాన కార్యదర్శి తమ్మారపు బ్రహ్మం, సీనియర్ పాత్రికేయులు పారా శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు రేగళ్ళ శ్రీనివాస్, డివిజన్ సభ్యులు యార్లగడ్డ శ్రీనివాసరావు, ఆకెన పవన్‌లు పాల్గొన్నారు.

# త్యాగాలు ఉద్యమ కారులవి -భోగాలు ఉద్యమ ద్రోహులవి

తిప్పర్తి, జూన్ 23, ప్రభాతవార్త:

ఉద్యమకారులవి త్యాగాలు ఉద్యమ ద్రోహులవి భోగాలు అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి అన్నారు. తిప్పర్తిలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాల పేరిత ప్రభుత్వ ధనంతో ముఖ్యమంత్రి కెసిఆర్ 20రోజుల పాటు నానా హంగామా చేసిండు తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఏ మేరకు నెరవేర్చాడని ఈ ఉత్సవాలు? ప్రభుత్వం ధనం వెచ్చించి జరిపిన ఉత్సవాలలో, తెలంగాణ సాధానలో భాగస్వాములైన అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇచ్చాడా? అధికారులతో, సొంత పార్టీ నాయకులు కార్యకర్తలు తప్ప ఉద్యమకారులు, సామాన్య ప్రజలు ఉత్సవాలలో పాల్గొన్నారా? నీళ్ళు, నిధులు, నియామకాల కొరకే దశాబ్దాల పాటు తెలంగాణ ఉద్యమం జరిగింది. సాధించిన తెలంగాణలో మాయ మాటలు తప్ప తెలంగాణ ప్రగతి కొరకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు నిజాయితీ, దమ్ము ఉంటే విద్య, ఉద్యోగ ఉపాధి, రంగాలలో కెసిఆర్ ప్రభుత్వం సాధించిన ప్రగతి ఉత్సవాలను ఉస్మానియా, కాకతీయ క్యాంపస్‌లలో విద్యార్థి, నిరుద్యోగ యువకులతో నిర్వహించండి దశాబ్ది ఉత్సవాలలో ముఖ్యమంత్రి కెసిఆర్ పక్కన పాల్గొంటున్న వారిని చూస్తుంటే ముఖ్యమంత్రికి సిగ్గుగా అనిపించకపోవచ్చు కానీ ఆచార్య జయ శంకర్, కాలోజి, కొండా లక్ష్మణ్‌బాపూజి మరియు తెలంగాణ కోసం అసువులు బాసిన అమరవీరుల ఆత్మలు క్షోబిస్తూ ఉంటాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి చూస్తుంటే ఉద్యమ కారులు త్యాగాలు చేస్తే ఉద్యమ ద్రోహులు భోగాలు అనుభవిస్తున్నారు. కెసిఆర్ ఉద్యమం సమయంలో అన్నట్లు కాపలా కుక్కలా ఉంటాను. మాట తప్పితే రాళ్ళు తీసుకొని కొట్టండి అనే పరిస్థితి దాపురించినట్లుందన్నారు.

## దీక్షకు సంఘీభావం

దేవరకొండ,23జూన్,ప్రభాతవార్త:

పట్టణంలో ఉన్న ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ యార్డు నిర్మాణం చేపట్టవద్దని డిమాండ్ చేస్తూ కళాశాల వద్ద ఎబివిపి ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్ష శుక్రవారానికి 4వ రోజుకు చేరుకుంది.ఈ దీక్షకు ఓబిసి జాతీయ ప్రధాన కార్యదర్శి నిఖిల్ ఆనంద్ , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు అంకురి నరసింహా, నియోజకవర్గం బిజెపి నాయకులు కేతావత్ లాలు నాయక్, కళ్యాణ్ నాయక్ ,ఎబివిపి రాష్ట్ర సోషల్‌మీడియా ఇన్చార్జ్ జగత్ కృష్ణ పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో విద్యార్థులను ప్రభుత్వం అన్నిరకాలుగా ఇబ్బందులకు గురి చేస్తుందని ,విద్యకు దూరం చేయాలని కుట్ర పన్నుతోందని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లమల గోపిచంద్, అంకురి శ్రావ్య, మానస, నాగలక్ష్మి, రుక్మిణి, రాకేష్, ప్రభు,ఈశ్వర్, నాయినాథ్, గోపి,అరవిందు, హేమసుందర్, ఆకాష్,తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ యార్డు నిర్మాణం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటి శుక్రవారం నల్లగొండ కలెక్టరేట్‌లోని డిఐఈవో కార్యాలయంలో సూపరిండెంట్ జ్యోతికి వినతి పత్రం అంజేశారు. కళాశాలలోమార్కెట్ నిర్మాణం జరిగితే భావితరాల విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను వివరించారు. వినతి పత్రం అందజేసిన వారిలోవలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళికృష్ణ, జమీర్ ఉన్నారు.




## గ్రామదేవతలకు పూజలు



మధిరటౌన్,జూన్23ప్రభాతవార్త

ఆషాడమాసం పర్వదినాలను పురష్కరించుకుని మండల పరిధిలోని మల్లారం గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున్న గ్రామంలోని పరమేశ్వరి అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మందడపు ఉపేందర్‌రావు, ఉపసర్పంచ్ దుర్గాభవానితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామాలలో విద్యుత్ అదాలత్‌లు

### -సమస్యలపై స్పందించిన ఎడిఇ



మధిర,జూన్23ప్రభాతవార్త

విద్యుత్ శాఖ పరిధిలోని సమస్యల పరిష్కారం ఇతర వివాదాల పరిష్కారం కోసం మధిర మండల పరిధిలోని విద్యుత్‌శాఖ దత్తతగ్రామాలైన అల్లీనగరం,ఖమ్మంపాడు గ్రామాలలో శుక్రవారం సబ్‌డివిజన్ ఎడిఇ అనురాధ ఆధ్వర్యంలో విద్యుత్ అదాలత్‌ను నిర్వహించారు. విద్యుత్‌వినియోగదారుల నుండి వచ్చిన సమస్యల అంశాలపై పరిష్కార చర్యలు చేపట్టారు. గ్రామంలోని ఎస్సీఎస్టీ విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న రాయితీని పొందేందుకు వీలుగా వారి వద్దనుండి అవసరమైన ధృవీకరణపత్రాలతో కూడిన దరకాస్తులను స్వీకరించారు.రూరల్ ఎఇ నాగేశ్వరరావు,విద్యుత్ రెవెన్యూ జెఇవో శివాని, సిబ్బందితో పాటు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

గుర్రంపోడ్, జూన్ 23, ప్రభాతవార్త:

పాల్వాయి గ్రామంలో గ్రామ బిఆర్ఎస్ యువజన నాయకులు మారెపాక గిరి తండ్రి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి నివాసంలో వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ యం.సి. కోటిరెడ్డి పరామర్శించారు. వీరితో పాటు జెడ్పిటిసి గాలి రవికుమార్‌గౌడ్, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు పాశం గోపాల్‌రెడ్డి, ఉట్లపల్లి సర్పంచ్ మదర్ష, మండల రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ బల్లురు నగేష్ గౌడ్, మాజీ యంపిటిసి శ్రీరాములు, మండల బిఆర్ఎస్ నాయకులు పానుగంటి నరసింహరావు, మత్స్యశాఖ అధ్యక్షులు మేకల వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షుడు బైరెడ్డి సత్యనారాయణ, గిరిగౌడ్, , పాల్గొన్నారు.

## నూతన ప్రిన్సిపాల్‌గా రవీంద్రచారి

నాగార్జునసాగర్,జూన్23, ప్రభాతవార్త:

నాగార్జునసాగర్‌లోని మహాత్మాజ్యోతిబాపూలే బిసి గురుకుల డిగ్రీ కళాశాలకు నూతన ప్రిన్సిపాల్‌గా రవీంద్రచారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో సూర్యాపేట విధులు నిర్వహించామని తెలిపారు. విద్యార్థులను ప్రగతి బాటలో నడిచేందుకు మార్గ నిర్ధేశంచేస్తూ కళాశాలకు మంచి పేరు తెచ్చేందుకు కృషి చేస్తాం అని అన్నారు. ఈకార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ అధ్యాపకులు పాల్గొన్నారు.




# అంగన్‌వాడీ సెంటర్లు ఆకస్మిక తనిఖీ

లక్ష్మీదేవిపల్లి, జూన్ 23 - ప్రభాతవార్త:

మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీవో కనకదుర్గ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు అంగన్‌వాడీ కేంద్రాలు తెరుచుకోలేదని ఇటీవల వచ్చిన వార్తల కారణంగా సెంటర్లను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలింతలు, చిన్నపిల్లఉల, తల్లులతో మాట్లాడి సెంటర్ల పనితీరు, ఆహారం, సెంటర్ తెరుస్తున్న వేళలపై అడగటం జరిగింది. హాజరు పట్టిక, యాప్, పరిశీలించి, తగు సూచనలు చేశారు. అనధికారికంగా గైర్హాజరు సాహించేది లేదని అంగన్‌వాడీ టీచర్లు సమాచారం లేకుండా గైర్హాజరైతే చర్యలు తప్పవని టీచర్లకు సూచించారు. లోలుతండా, సీతారాంపురం, స్టేజి తండా, గోరియా తండా, హోలియాతండా, బట్టుతండా, తెలగరామవరం, గౌండ్ల రామవరం, కారుకొండ సెంటర్లు తనిఖీ చేశారు.







## ఉద్యమకారులకు ఘన సన్మానం

మంచుపల్లి, జూన్ 23 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా గూడెల్లి యాకయ్య ఆధ్వర్యంలో మండలంలోని రుద్రంపూర్ పంచాయతీ తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బదావత్ శాంతి, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని శాలువ కప్పి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు సంకుబాపన అనుదీప్, పెనగడప వైద్యాధికారి జ్యోతి, సీపీఐ నాయకుడు తోట రాజు, నిమ్మల రాజు, చిట్టి సంపత్, ఎండీ షబ్బీర్, మున్వర్, కొంకటి కృష్ణ, తెలంగాణ క్రాంతి, యూసుఫ్, జలీల్, బన్న పద్మ, ప్రసాద్, ఇళ్ల ప్రసాద్, రాములు, లిక్కి చంద్రశేఖరన తదితరులు పాల్గొన్నారు.

## జీఎం సీపీపీగా బాధ్యతలు చేపట్టిన జక్కం రమేష్

కొత్తగూడెం, జూన్ 23 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎంగా బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై వచ్చిన జక్కం రమేష్ కార్పోరేట్ జీఎం సీపీపీగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల అనుమతుల కోసం కృషి చేస్తానని, సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల సర్దుబాటు, కొత్త రిక్రూట్‌మెంట్ ఏర్పాట్లపై ఉన్నతాధికారుల సహాయ సహకారాలతో తనవంతు బాధ్యతగా పనిచేస్తానని అన్నారు.

## డిప్యూటీచీఫ్ లేబర్ కమీషనర్‌ను కలిసిన నాయకులు

కొత్తగూడెం టౌన్, జూన్ 23 - ప్రభాతవార్త:

హైదరాబాద్‌లో ఉన్న డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్‌ను సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. సింగరేణిలో జరిగే గుర్తింపు సంఘం ఎన్నికలను నాలుగు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఆంతోటి నాగేశ్వరరావు, కనుకుల తిరుపతి, జిమ్మిడి మల్లేష్, కారుకూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## 25న జరిగే మేదరి కులస్తుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

పాలకుర్తి, జూన్ 23 ప్రభాతవార్త :

ఈనెల 25న సిద్దిపేటలో జరిగే మేదరి కులస్తుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనగామ జిల్లా మేదరి మహేంద్రసంఘం అధ్యక్షుడు నీలం సుధాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలో మండల అధ్యక్షుడు రేపాల అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయనహాజరై మాట్లాడుతూ ఈనెల 25న సిద్దిపేట జిల్లకేంద్రంలో మేదరి సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర కార్యవర్గం అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారం మహోత్సవానికి రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమానికి జిల్లాలోని మేదరి మహేంద్రసంఘం నాయకులు కుటుంబ సభ్యులు అంధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకులు కృష్ణమూర్తి, టి.నరసింహులు, టి.రవి, టి.రాజు, షేర్ల విజయుడు, కల్లూరు భిక్షపతి, సోమయ్య, సారంగం, రేపాల శ్రీను, వెంకటేష్ పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ఇసుక లారీ

**ఒకరు మృతి**

చిల్పూర్, జూన్ 23 ప్రభాతవార్త :

ఇసుకలారీ ట్రాక్టర్‌ను ఢీకొట్టిన సంఘటనలో ఒకరు మృతిచెందగా మరొకరు తీవ్రగాయాలైన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మండలంలోని చిన్నపెండ్యాల గ్రామ సమీపాన హైవే రోడ్డు హన్మకొండ -హైదరాబాద్ వెళ్లే హైవే రూట్‌లో శుక్రవారం తెల్లవారుజామున చిన్నపెండ్యాల ఎల్లమ్మ గుడివద్ద మల్కాపూర్ గ్రామానికిచెందిన కనకం అఖిల్(22), వెంకటసాయిచంద్ర(30) ఇద్దరు కలిసి భూపాలపల్లి నుంచి మల్కాపూర్‌కు ట్రాక్టర్ తేవడానికి వెళ్లి తిరిగి వస్తుండగా చిన్న పెండ్యాల రహదారిపై అతివేగంతో టీఎస్07 యుఎఫ్456 నంబరుగల ఇసుకలారీ ఆగివున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో కనకం అకిల అక్కడికక్కడే మృతిచెందగా వెంకటసాయిచంద్ర తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతిచెందిన అఖిల్‌ను, తీవ్రంగా గాయపడిన వెంకటసాయిచంద్రను ఎంజీఎంకు తరలించినట్లు ఎస్ఐ బొల్లం వినయ్‌కుమార్ తెలిపారు.

## విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ

పాలకుర్తి, జూన్ 23 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు దాత హేమలత అందించిన సుమారు రూ.7500విలువగల నోటుపుస్తకాలు, పలుకలు, పెన్నులు, పెన్సిల్స్ శుక్రవారం అందచేశారు. గ్రామ సర్పంచ్ యాకాంతరావు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం పి.శోభరాణి, పాఠశాల హెచ్ఎం పోగు ఆంజనేయులు, ఎస్ఎంసీ చైర్మన్ గుండె సోమయ్య, ఉపాధ్యాయ బృందం సిహెచ్.శ్రీనివాస్, ఎ.సంధ్యారాణి పాల్గొన్నారు.

## వెల్ది జీపీకి వైకుంఠ స్వర్గరథం అందచేత

రఘునాథపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :

మండలంలోని వెల్ది గ్రామపంచాయతీకి రఘునాథపల్లి మండలకేంద్రానికి చెందిన వీరమల్లరాజేశ్వర రావు వారి తల్లిదండ్రులు కీ.వీరమల్ల లక్ష్మి-శంకరయ్య జ్ఞాపకార్థం రూ.3లక్షల విలువైన వైకుంఠ స్వర్గరథం వాహనాన్ని శుక్రశారం విరాళంగా వెల్ది గ్రామానికి అందచేశారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో వార్డుసభ్యులు గ్రామపెద్దల సమక్షంలో సర్పంచ్ కొయ్యడ మల్లేశ్‌కు వైకుంఠ స్వర్గరథం వాహనానికి సంబంధించిన పత్రాలను అందచేశారు. ఈసందర్భంగా దాతలను గ్రామస్థులు అభినందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సింగిరెడ్డి తిరుమల్‌రెడ్డి, పెద్దగోని రాజు, కావటిరాజు, గువ్వ యాదలక్ష్మి, దర్శనాల రవి, పెండ్లి లావణ్యరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నోముల సాయిబాబా, కారోబార్ కొయ్యడ భిక్షపతి, రంగు శ్రీనివాస్, బత్తిని మల్లేశ్, పెండ్లి సోమిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆరెల్లసత్తయ్య, తాడూరి సత్తయ్య, బుచ్చయ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందచేత

పాలకుర్తి, జూన్ 23 ప్రభాతవార్త :

మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన కోతి అంజమ్మ ఇటీవల మృతిచెందడంతో ఆ కుటుంబానికి శుక్రవారం ఆత్మీయ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో 50కిలోల బియ్యం అందచేశారు. ఈసందర్భంగా సంస్థ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు తమ ఆత్మీయ స్వచ్ఛంద సేవాసంస్థ ద్వారా సహాయం అందచేయడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసంస్థ సభ్యులు బిర్రు సోమేశ్వర్, ముస్కు కేశవరావు, ఏదునూరి మదర్, తొడుసు మల్లేశ్, జక్కులరాజు, అనంతుల పురుషోత్తం, యార రాజు, బిర్రు వెంకటేశ్వర్లు, అనుముల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అధికారంలోకి రావాలని ఎమ్మెల్యేపూజలు

చిల్పూర్ జూన్ 23 ప్రభాతవార్త :

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య 21రోజుల పాటు చేపట్టిన పల్లెప్రగతి నివేదన యాత్ర కార్యక్రమం గురువారంతో ముగియడంతో చిల్పూర్ పల్లెనిద్రతో బుగులు వేంకటేశ్వరుడి ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజల భాగస్వామ్యం, పార్టీ శ్రేణుల సహకారంతో విజయవంతంగా ముగిసిందన్నారు. ఈసందర్భంగా చిల్పూర్ దేవాలయ శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామికి ఎమ్మెల్యే రాజయ్య స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా పార్టీ మూడవసారి అధికారంలోకి రావాలని స్వామివారిని కోరుకుని తలనీలాలు స్వామివారికి సమర్పించారు. కార్యక్రమంలో గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, పార్టీ అధ్యక్షులు భూక్య రమేష్‌నాయక్, మండలపార్టీ ఉపాధ్యక్షులు వెలుపల గట్టయ్య, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, శ్యాంసుందర్, రంగుహరీష్, గడ్డమీది వెంకటస్వామి, కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, పోలెపల్లి రంజిత్‌రెడ్డి, సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, మోతె శ్రీను, బొల్లం వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకులను నిలదీస్తేనే సమస్యలు పరిష్కారం

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**



*లక్ష్మీదేవిపల్లి, జూన్ 23 - ప్రభాతవార్త:* పాలకులను, అధికారులను ప్రశ్నిస్తూ, నిలదీస్తేనే ప్రజా సమస్యలపై పరిష్కారం లభిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధిలోని ఇందిరానగర్ ప్రాంతంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ప్రజలను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ సెంటర్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... మారుమూల ఏజెన్సీ గ్రామాలతో పాటు మైదాన ప్రాంతంలోని గ్రామాల్లో కూడా ప్రజలు ఇప్పటికీ కనీసం మౌలిక వసతులకు నోచుకోని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. జిల్లా కేంద్రంతో పాటు కేంద్రానికి ఆనుకొని ఉన్న గ్రామాలు ప్రజలు నీటి కోసం అల్లాడుతున్న పరిస్థితులు ఉన్నాయని, ఏండ్లు గడుస్తున్నా నీటి సమస్య తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ హామీ మేరకు అర్హులైన పేదలందరికీ గృహ వసతి కలినపంచాలని, గృహలక్ష్మీ పథకానికి త్వరితగతిన ధరఖాస్తులు స్వీకరించి రూ.10 లక్షలు మంజూరు చేయాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, మహబూబ్, కుమారి, శమీమ్, నాగయ్య, జాకీర్, సాయికృష్ణ, పర్వీన్, యాకూబ్, కాంతమ్మ, ఉప్పలమ్మ, యాకూబ్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు గ్రాండ్ సక్సెస్: కొత్వాల



*పాల్వంచ, జూన్ 23 - ప్రభాతవార్త:* ఈ నెల 2వ తేదీ నుంచి 22వ తేదీ వరకు రాష్ట్రంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు గ్రాండ్ సక్సెస్ అయ్యాయని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 2వ తేదీన అవతరణ దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణలతో మొదలైన దశాబ్ది ఉత్సవాలు రోజుకొక శాఖకు సంబంధించి 2014 సంవత్సరానికి ముందు, తర్వాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నేటి వరకు ఆర్థిక, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్‌లు కార్యక్రమాలను పర్యవేక్షించి విజయవంతం చేసినందుకు కొత్వాల అభినందించారు. ఈ ఉత్సవాల జయప్రదానికి నిత్యం కృషి చేసిన అన్నిశాఖల అధికారులకు, ప్రజా ప్రతినిధులను అభినందించారు.

## పట్టణ ప్రజల మంచినీటి ఘోషను తీర్చాలి

**- సీపీఐ ఆధ్వర్యంలో వినూత్న నిరసన**

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 23 - ప్రభాతవార్త:* కొత్తగూడెం పట్టణ ప్రజల మంచినీటి ఘోషను తీర్చాలని, ప్రతీ రోజు సమయానుకూలంగా నీటిని విడుదల చేయాలని, ప్రతీ వార్డుకు తక్షణమే రెండు చేతి బోర్లు, మినీ వాటర్ స్కీంను ఏర్పాటు చేయాలని సీపీఐ పక్షం మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. బస్టాండ్ సెంటర్‌లో ఉన్న అమరవీరుల స్థూపం వద్దకు చేరుకొని అక్కడి నుంచి ఖాళీ బిందెలు, బకెట్లు, బ్రెష్‌లు చేతపట్టుకొని లుంగీలు కట్టుకొని మెడలో కండువాలు వేసుకొని వినూత్నంగా ర్యాలీగా కాలినడకన వెళ్లి మున్సిపల్: కార్యాలయం వద్ద బైఠాయించారు. ధర్నా చేశారు. ఈ నిరసన దశలో వన్‌టౌన్ పోలీసులుకు, మున్సిపల్ కౌన్సిలర్లకు మధ్య వాగ్వాదం జరిగింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ డీఈ, మున్సిపల్ మేనేజర్, టీపీవో, అధికారులు అక్కడికి చేరుకొని కౌన్సిలర్లకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా వారు ఆందోళన ఆపేది లేదని భీష్మించుకొని నిరసన నినాదాలు మార్మోగేలా మంచినీళ్లు ఇవ్వండి మహాప్రభో అంటూ సీపీఐ నాయకులు, మహిళలు అధికారులను నిలదీశారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయకుమార్, మునిగడప పద్మజ, నేరెళ్ల సమైక్య, మాచర్ల రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.




## బాధ్యతలు చేపట్టిన జీఎంకు సన్మానం

*కొత్తగూడెం, జూన్ 23 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎంగా శాలెంరాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రంలు ఆధ్వర్యంలో జీఎంకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఏరియాలోని ఉద్యోగులకు ప్రమోషన్లు, మౌలిక సదుపాయాలు, జీకేవోసీ నుంచి ఎవరినీ పంపకుండా ఇక్కడే ఏరియాలోనే సర్దుబాటు చేయాలని, ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి రావడానికి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, ఎస్ఎస్‌వో రమణారెడ్డి, నాయకులు పొదిల శ్రీనివాసరావు, రమేష్‌బాబు, విప్లవ్, మోహన్‌రెడినడ, జల్లి కిరణ్, వల్లాల శంకర్, గోపు కుమారస్వామి, నిమ్మల రాజేశ్వరరావు, చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, గౌస్, శనిగరపు శంకర్, ఎండీ సత్తార్‌పాషా, కుమార్, నటరాజ్, సుద్దాల నరసింగం, మురళీకృష్ణ, ఉపేంద్రా చారీ, సంజయ్, సకినాల సమ్మయ్య, బాలేరు, సదానందం, మంగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఏరియా జీఎం శాలెంరాజు

*కొత్తగూడెం, జూన్ 23 - ప్రభాతవార్త:*



ఇటీవల జరిగిన జీఎంల బదిలీల్లో భాగంగా ఇల్లెందు ఏరియా జీఎంగా విధులు నిర్వహిస్తూ కొత్తగూడెం ఏరియాకు బదిలీపై వచ్చిన జీఎం శాలెంరాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌ల అధిపతులు, సీఎంవోఏఐ ప్రతినిధులు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు జీఎం కార్యాలయంలోని జీఎం ఛాంబర్‌లో ఎం.శాలెంరాజుకు పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు. ఎస్‌వోటు జీఎం కోటిరెడినడ, ఏజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, పీవీకే ఏజెంట్ రవీందర్, సీఎంవోఏఐ ప్రెసిడెంట్ పాలడుగు శ్రీనివాస్, యోహాన్, ఎంవీటీసీ మేనేజర్ శర్మ, ఎన్విరాన్‌మెంట్ మేనేజర్ సత్యనారాయణ, ఎస్ఎస్‌వో రమణారెడ్డి, ఎంవీటీసీ ఆఫీసర్ కలవల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు ట్యాబ్‌లు పంపిణీ

*చుంచుపల్లి, జూన్ 23 - ప్రభాతవార్త:*



ప్రభుత్వ పాఠశాలల కార్యకలాపాలన్నీ ఇక ఆన్‌లైన్‌లోనే నిర్వహించే నిమిత్తం తెలంగాణ విద్యాశాఖ అవసరమైన అన్ని చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాలకు చెందిన ప్రధాన ఉపాధ్యాయులందరికీ చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీలోని శ్రీచైతన్య సూనకల్‌లో కొత్తగూడెం ఎంఈవో జుంకీలాల్, విద్యాశాఖ ఏఎస్‌వో సతీష్‌ల చేతుల మీదుగా ట్యాబ్‌లను అందించారు. నాలుగు మండలాల హెచ్‌ఎంలతో పాటు సీఆర్‌పీలు, డీఈవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## యువశక్తిని మేల్కొలిపే దిశగా క్విజ్ పోటీలు

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 23 - ప్రభాతవార్త:*



యువశక్తిని మేల్కొలిపే దిశగా క్విజ్ పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, సంచలనాత్మక హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా జూలై 2వ తేదీన రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీల కోసం యువతీ, యువకులు, విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. మండలంలోని కృష్ణవేణి జూనియర్ కాలేజీలో, నలంద జూనియర్ కాలేజీ, వివేకవర్ధని డిగ్రీ కాలేజీల్లో విద్యార్థులను కలుసుకొని కాంపిటేషన్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆంతోటి పాల్, కొప్పుల రమేష్, కొండం వెంకన్న గౌడ్, బత్తుల వెంకటేశ్వరరావు, ఏలూరి రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీసారా అమ్మిన వ్యక్తికి జైలుశిక్ష

*కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 23 - ప్రభాతవార్త:* కల్తీ సారా అమ్మి నలుగురి చావుకు కారణం అయిన కంభంపాటి రామయ్యకు రెండు సంవత్సరాలు జైలు, జరిమానా విధిస్తూ కొత్తగూడెం అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఆడెపు నీరజ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి... ఎల్లాపురం గ్రామ వాస్తవ్యుడు పూసల రవికుమార్, బానోత్ వీక్య, 13 మంది 2013 జనవరి 30న మధ్యాహ్నం మంటబాలుతండా శివారు ఎల్లాపురం గ్రామస్తుడైన కంభంపాటి రామయ్య కల్లు కొట్టు వదనద మధ్యాహ్నం ఈత కల్లు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లి వాంతులు, విరోచనాలు చేసుకొని ఉండగా చికిత్స నిమిత్తం తీసుకెల్లి చికిత్స చేయించి మెరుగైన వైద్యం గురించి ఖమ్మంలోని మమత ఆస్పత్రికి వైద్యం నిమిత్తం తీసుకెళ్లారు. తెల్లవారి కల్తీ స్వామి చనిపోయారని, 2013 ఫిబ్రవరి 1న కొమరారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై మల్లయ్య ప్రథమ సమాచార రిపోర్టు నమోదు చేసుకున్నాడు. మిగతావారు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 2013 ఫిబ్రవరి 9న బానోత్ లింబ్రా 2013న ఫిబ్రవరి 10న బానోత్ బిక్షాలు చనిపోయారు. నలుగురు చనిపోవడానికి కారణమైన వ్యక్తిపై గుండాల సీఐ ఈశ్వరయ్య దర్యాప్తు అనంతరం ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో 34 మంది సాక్షుల విచారించారు. ఏపీపీ పీవీడీ లక్ష్మి వాదించారు. కోర్టు లైజన్ ఆఫీసర్ ఎం.హరిగోపాల్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ బి.రామారావులు సహకరించారు.




# పోడు సాగుదారులకు ఏకకాలంలో పట్టాలు పంపిణీ చేయాలి

**-టీపీజీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎంపీ మిడియం బాబురావు డిమాండ్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

పోడు సాగుచేసుకుంటున్న రైతులకు ఏకకాలంలో పట్టాలు పంపిణీ చేయాలని టీపీజీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎంపీ మిడియం బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం ముందు ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మిడియం బాబురావు మాట్లాడుతూ .. తరతరాలుగా పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులందరికి ఏకకాలంలో ఒకేసారి పట్టాలు పంపిణీ చేయాలని వారందరికి రైతుబంధు వర్తింపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సొంత స్థలం ఉన్న ప్రతి లబ్ధిదారులకు గృహలక్ష్మీ పథకం ద్వారా ఇండ్ల నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించాలని, ఉపాధి కూలీలకు



పెండింగ్ బకాయిలు చెల్లించాలని, అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా రైతులందరికి బ్యాంకు మంజూరు చేయాలని, రైతులకు ఎరువులు, పురుగుమందులు సబ్సీడీలో అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాసమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తులో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆందోళనలు, పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య, వ్యకాస మండల అధ్యక్షుడు సోయం వీర్రాజు, సోయం లక్ష్మీనర్సు, పలువురు రైతాంగం పాల్గొన్నారు.

## సాయి మందిరానికి రూ.I.5లక్షల విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:



భద్రాచల జూనియర్ కళాశాల సెంటర్‌లోని శ్రీ సాయిబాబా వారి మందిరానికి హైదరాబాదులో నివాసం ఉంటున్న పెద్దిరెడ్డి బాల నాగేందర్ రావు, ప్రేమ కుమారి దంపతులు, వారి కుమారుడు కోడలు పెద్దిరెడ్డి విశ్వానాథ్- సింధు, పులిజాల శోభారాణి కలిసి బాబా వారికి నూతనంగా చేయించ తలపెట్టిన స్వర్ణ సింహాసనం, మకర తోరణం(బంగారు పూతతో)నకు లక్షన్నర విరాళంను అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తికి అందించారు. వీరితోపాటు సభ్యులు గొర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. విరాళం అందించిన దాతలను శాలువాలతో సత్కరించి బాబా వారి చిత్రపటాన్ని అందించారు. అర్చకులు దాతలను ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## క్రికెట్ టోర్నమెంట్‌లో పోలీసు టీం విజయం

**మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్న కృష్ణారావు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం ఫ్రెండ్స్ యూత్ టోర్నమెంట్ పోటీలలో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో దబ్బనూతుల టీంపై దుమ్ముగూడెం పోలీసు టీం విజయం సాధించింది. మండల పరిధిలోని ములకపాడు గ్రామం వద్ద దుమ్ముగూడెం పీహెచ్‌సీ ఆవరణలో దుమ్ముగూడెం - చర్ల మండలాలకు చెందిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు, ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్నాయి. శుక్రవారం దబ్బనూతుల వర్సెస్ దుమ్ముగూడెం పోలీసు టీం మధ్య జరిగిన క్రికెట్ పోటీల్లో తొలుత బ్యాటింగ్ దబ్బనూతుల టీం 68 పరుగులు చేయగా 69 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన దుమ్ముగూడెం పోలీసు టీం మూడు ఓవర్లు మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో అత్యంత ప్రతిభ కనపరిచిన పోలీసు టీం నుండి కృష్ణారావుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్ చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహక కమిటీ సభ్యులు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## రెండవ రోజు విస్తృతంగా సాగిన ఇంటింటికి బీజేపీ కార్యక్రమం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



భద్రాచల పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల పరిపాలన పూర్తయిన సందర్భంగా మహాజన్ సంపర్క్ భాగంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని రెండో రోజు ప్రారంభించి ప్రతి గడపగడపకు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రములను, స్టిక్కర్లను అందజేసి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేసిన అనేక సంక్షేమ పథకాలను వివరించారు. 9 సంవత్సరాలలో సేవా సుపరిపాలన ద్వారా పేదలకు సంక్షేమ నిత్యం అందుబాటులో ఉంటూ పనిచేస్తుందని అన్నారు. ప్రతి వ్యక్తి ద్వారా ప్రభుత్వానికి మద్దతు పలుకుతూ 9090902024 ఫోన్ నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి మద్దతు తెలుపవలసిందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రాజు, బెహారా జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీష్, మండలం అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బోడ సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి త్రిబుల్ ఎక్స్ చక్రవర్తి, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ములిశెట్టి నిఖిల్, యువమోర్చా మండల అధ్యక్షులు అన్నం హరీష్, మండల కమిటీ ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, సూరత్ సుదర్శన్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పిసి కేశవ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, దళిత మోర్చా మండల అధ్యక్షులు వి.క్రాంతిబాబు, గద్దం శ్రీహరి, మండల కమిటీ ఉపాధ్యక్షులు అల్లాడి వెంకటసుబ్బయ్య, మండల కార్యదర్శి కాసాని శ్రీనివాస్, సాయి లక్ష్మణ్, ఓ.సాయి, రాము, మోహన్ కృష్ణ, దురిసోజు పాండురంగ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ఉన్నది గిరిజనుల కోసమేనా?

**-సిపిఐ మండల కార్యదర్శి ముప్వా వెంకటేశ్వరరావు**

సారపాక, ప్రభాతవార్త:



మండలంలోని సారపాక మేజర్ గ్రామపంచాయతీలోని శ్రీరాంపురం ఎస్టి కాలనీ స్కూలును శుక్రవారం సిపిఐ బృందం సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ముప్వా వెంకటేశ్వరావు మాట్లాడుతూ.. సారపాకకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీరాంపురం ఎస్టి కాలనీలో 100 గిరిజన కుటుంబాలు నివాసం ఏర్పాటు చేసుకొని ఆధార్ కార్డు, రేషన్ కార్డు అన్ని ఆధారాలతో గత 20 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. గిరిజనులకు కనీసం వారికి మౌలిక వసతులు కూడా లేవని, ఇప్పటికి కరెంటు లేక చీకటిలోనే ఉంటున్నారని, రోడ్డు సౌకర్యం లేక గతంలో ఆసుపత్రికి తీసుకుని వెళ్తుండగా మార్గం మధ్యలోనే ఇద్దరు చనిపోయారని, వారికోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐటీడీఏ కూడా ఏమి పట్టించుకోవడం లేదు అన్నారు. ఓట్లు వేయడానికి పనికి వచ్చిన వీరు అభివృద్ధికి పనికిరారా అని ప్రశ్నించారు. స్వాతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు అవుతున్న గిరిజనుల బతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు చదువుకోవడానికి సరైన స్కూల్, అంగన్వాడీ కేంద్రం అందుబాటులో లేదని ఆయన అన్నారు. స్వచ్ఛంద సంస్థ వారు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన స్కూలు ఉన్న కూడా వర్షాకాలంలో వర్షం వస్త వర్షం నీరు మొత్తం స్కూల్లోనే చేరుతుందని, ఇప్పటికైనా పై అధికారులు కలగచేసుకుని గిరిజనులకు మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పేరాల శ్రీనివాసరావు, జహీర్, వంకాయలపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు డబుల్ బెడ్ రూములు కోసం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ తహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తూ భగవాన్‌రెడ్డికి వినతి పత్రం, వ్యక్తిగత దరఖాస్తులు అందజేశారు. అనంతరం మార్కెట్ సెంటర్ నుండి తహసిల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీగా ప్రదర్శనగా నినాదాలు ఇస్తూ డబుల్ బెడ్ రూములు అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. అర్హత కలిగిన



నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వ్యకస మండల కార్యదర్శి భయ్యా రాము, ఐద్వా మండల కార్యదర్శి పాపినేని సరోజన, వ్యకాస మండల అధ్యక్షులు ఎస్.కె.అబిద, సిఐటియు కన్వీనర్ తిరుపతయ్య, కొమ్మరాజు, సత్యనారాయణ, వై.అప్పారావు, మానురు నాగేశ్వరావు, విలాసాగర్ రజిని, చంద్ర, కమటం మరియమ్మ, సునీత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సంజీవ్‌నాయక్ జన్మదిన వేడుకలు

ఇల్లెందు రూరల్, జూలై 23 - ప్రభాతవార్త:



మండలంలోని వేములవాడ గ్రామ పంచాయతీలోని ఆంజనేయపురం అభయాంజనేయస్వామి ఆలయంలో చుట్టుపకకల ఉన్నటువంటి ప్రజలు భూక్యా సంజీవ్‌నాయక్ జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొన్ని గ్రామాలకు ఆర్థిక సాయం చేసి ప్రజల మనస్సును చూరగొన్న గొప్ప నాయకుడు సంజీవ్‌నాయక్‌గా ప్రజలగుండెల్లో నిలిచిపోయి ఉన్నటువంటి వ్యక్తి అంటూ ప్రజలు, అభిమానులు కొనియాడారు.

# గురుసేవగా మెగా రక్తదాన శిబిరం: డాక్టర్ కృష్ణచైతన్యస్వామి



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:
పట్టణంలోని శ్రీ అహోబిల మఠం వేదికగా శుక్రవారం మెగా రక్తదాన శిబిరాన్ని శ్రీ నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ.. శుక్రవారం అహోబిలం మఠాధిపతులు శ్రీవన్ శఠకోప రంఘనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామివారి 68వ తిరు నక్షత్ర మహోత్సవం సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలోని అనేక ప్రాంతాలలో అన్నార్తులకు అన్నదానం, వస్త్రదానంతోపాటు మెగా రక్తదాన శిబిరాలను కూడా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎంతోమంది నృసింహ భక్త కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని, గత కొన్ని సంవత్సరాలుగా తమ గురువుగారి తిరునక్షత్ర మహోత్సవం సందర్భంగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉన్నామని, అందులో భాగంగానే ఈ సంవత్సరం వృద్ధులకు, అనాధలకు, అన్న ప్రసాద వితరణ, వస్త్ర దానం కూడా చేయడం జరిగిందని అన్నారు. ఈ లోకంలో తను ఎలా ఉన్న తన శిష్యులు మాత్రం ప్రయోజకులు కావాలని అహర్నిశలు శ్రమించే నిస్వార్థ సేవకుడు గురువని, అటువంటి గురు సేవలో తరించే భాగ్యం మన నృసింహ సేవా వాహినికి దక్కడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని, నిజమైన గురుభక్తికి ప్రత్యేక నిదర్శనం శ్రీ నృసింహ భక్త కుటుంబమేనని, సమాజసేవే పరమావధిగా భావించి గురువు సూచన మేరకు ప్రతినిత్యం ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే స్పందించి సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి నృసింహ సేవా వాహిని సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ శ్రీధర్ స్వామి, నృసింహ సేవా వాహిని బృందం తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ ఆఫీసర్ ట్రైనీలను అభినందించిన జీఎం పర్సనల్ బసవయ్య

కొత్తగూడెం, జూన్ 23 - ప్రభాతవార్త:



నిజాయతీ, క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాలని జీఎం పర్సనల్ కే.బసవయ్య అన్నారు. వెల్ఫేర్ ఆఫీసర్ ట్రైనీలను ఆయన అభినందించారు. సింగరేణి సంస్థ మే నెలలో నిర్వహించిన వెల్ఫేర్ ఆఫీసర్ ట్రైనీ ఈ1 గ్రేడ్‌గా ఎంపికైన ఉద్యోగం పొందిన ఆరుగురు అభ్యర్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకాలం కమ్యూనికేషన్ సెల్ కో ఆర్డినేటర్‌గా పనిచేసి ఈ పరీక్షలో అర్హత సాధించిన సాయికృష్ణను జీఎం పర్సనల్ అభినందించారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం చేస్తూ అధికారిగా ఉద్యోగోన్నతి పొందడం చాలా అదష్టం అని, నీతి, నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో ఎల్లప్పుడు కార్మికుల శ్రేయస్సు కోసం పాటుపడాలని పై అధికారుల సూచనలు, ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ పురోగతికి పాటుపడాలని సూచించారు. డీజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు, ధన్పాల్ శ్రీనివాస్, జీవీ కిరణ్‌కుమార్, శివకుమార్‌లు పాల్గొన్నారు.

## క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపిన డీఎస్పీ

కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 23 - ప్రభాతవార్త:
రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యువజన క్రీడల కార్యాలయం, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 37వ ఒలంపిక్ డే రన్ 2023ను జిల్లా యువజన, క్రీడల అధికారి సీతారాం, కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, పుట్టా శంకరయ్యలు ఒలంపిక్ జ్యోతిని వెలిగించి జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు జరిగిన రన్‌లో డీఎస్పీ రెహమాన్ ఒలంపిక్ జ్యోతిని పట్టుకొని పాల్గొన్నారు. క్రీడాకారులతో కలిసి రన్నింగ్ చేస్తూ వారికి మరింత ఉత్సాహాన్ని నింపారు. ఈ రన్‌లో పాల్గొన్న క్రీడాకారులను, క్రీడా సంఘాల ప్రతినిధులను అభినందించారు.



### ప్రజలు సమస్యలతో ఇబ్బంధులు పడుతుంటే

# ప్రభుత్వం ఉత్సవాలు చేసుకోవడం దుర్మార్గం

**-నీళ్లతో బిందెలు నిండే వరకు కదిలేది లేదు, పోరాటం ఆపేదిలేదు**

**-సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా పార్టీ ఆధ్వర్యంలో రాస్తా రోకో నిర్వహించిన 3 గ్రామాల ప్రజలు**

**-ప్రజలకు సరిపడా ట్యాంకర్లతో నీళ్లు సరఫరా చేపిస్తామని తహసిల్దార్ హామీ ఇవ్వడంతో ధర్నా విరమించిన ప్రజలు**



చర్ల ప్రభాతవార్త:
చర్ల మండలం కొయ్యూరు పంచాయతీలోని రేగుంట, కొయ్యూరు, సుందరయ్య కాలనీ గ్రామాల ప్రజలు మంచినీటి సమస్యల పరిష్కరించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా పార్టీ ఆధ్వర్యంలో రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండా చరణ్ మాట్లాడుతూ.. రెండు నెలలుగా ఈ గ్రామప్రజలకు మంచినీళ్ల రావడంలేదని, దాని కారణంగా ప్రజలు తీవ్రంగా ఇబందులకు గురి అవుతున్నారని అన్నారు. కనీసం బట్టలు ఉతకటానికి, గిన్నెలు కడగటానికి, స్నానం చెయ్యడానికి కూడా నీళ్ల లేక నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. ప్రజలు ఇన్ని ఇబ్బంధులు పడుతుంటే అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకవడం వారి నిర్లక్ష్యంకు నిదర్శనం అని అన్నారు. ఒక పక్క తాగడానికి నీళ్ల లేక ప్రజలు అల్లాడుతుంటే ప్రభుత్వం ఉత్సవాలు చేసుకోవడం దుర్మార్గం అని అన్నారు. ఉత్సవాలు జరుపుకుంటు అధికారులు మినరల్ వాటర్ త్రాగుతుంటే ప్రజలు మాత్రం బురద నీరు త్రాగి రోగాల బారిన పడవలసి వస్తుందని మండిపడ్డారు. మిషన్ భగీరథ పూర్తిగా ఈ గ్రామాలలో విఫలమైందని అన్నారు. నీళ్ల వచ్చే వరకు ఇక్కడినుండి కదిలేది లేదని అన్నారు. స్థానిక తహసిల్దార్ భరణిబాబు ఘటన స్థలంకు చేరుకొని ప్రజలకు సరిపడా నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసిస్తామని హామీ ఇచ్చారు. అప్పటికప్పుడే తహసిల్దార్ ఒక ట్యాంకర్‌ని తెప్పించి నీటిని బిందెలో పట్టించిన తర్వాతనే తహసిల్దార్ హామీ మేరకు ఈ రాస్తారోకోని విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పాలెం నాగరాజు, పార్టీ చర్ల టౌన్ నాయకలు మునిగల శివ, గ్రామస్థులు నర్సిరత్నం, వారా పద్మ, దుర్గ, జ్ఞానమ్మ, వరలక్ష్మి, సత్యం, నాగబాబు, దుర్గయ్య, సాంబా, సారయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## కట్టెకోలను సత్కరించిన కల్వకుంట్ల

ఖమ్మం కార్పోరేషన్ ప్రభాతవార్త:



భారత జాగృతి సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదులోని బొగ్గులకుంట తెంగాణ సారస్వత పరిషత్‌లో రెండు రోజులపాటు సాహిత్య సభలను ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ముగింపు సభలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన కవులను సంస్థ సత్కరించింది. ఈ సభలకు హాజరైన ఖమ్మంకు చెందిన ప్రముఖ కవి, జర్నలిస్ట్ కళాభారతి ఉపాధ్యక్షులు, కళావేదిక ఉపాధ్యక్షులు కట్టెకోల చిన నరసయ్యను ఎమ్మెల్సీ, భారత జాగృతి సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మెమెంటోతో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, రాష్ట్ర గ్రంధాలయాల సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్‌లు నరసయ్యను అభినందించారు.

## జిల్లాకేంద్రంలో ఒలంపిక్ డే రన్

కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 23 - ప్రభాతవార్త:



రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యువజన క్రీడల కార్యాలయం, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 37వ ఒలంపిక్ డే రన్ 2023ను జిల్లా యువజన, క్రీడల అధికారి సీతారాం, కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, పుట్టా శంకరయ్యలు ఒలంపిక్ జ్యోతిని వెలిగించి జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. కొత్తగూడెం క్రీడలకు పెట్టింది పేరని, జిల్లా నుంచి ఎంతో మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయితో పాటు సీఎం కప్‌లో భాగంగా రాష్ట్ర స్థాయిలో 7 పతకాలు సాధించి మన జిల్లాకు పేరు తేవడం జరిగిందని అన్నారు. జిల్లాకు ఎక్కువ పతకాలు వచ్చేల క్రీడల శాఖ ద్వారా ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ ఉదయ్‌కుమార్, తిరుమలరావు, లక్ష్మయ్య, స్పోర్ట్స్ అసోసియేషన్ సెక్రటరీలు కృష్ణారావు, రమేష్, ఉదయ్, కాశీహుస్సేన్, జాన్సన్, ఇమాం, శ్రీధర్, మొగిలి, స్వాతిముత్యం, హనుమంతు రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికీ గృహలక్ష్మీ పథకం అమలు చేయాలి

సుజాతనగర్, జూన్ 23 - ప్రభాతవార్త:
అర్హులైన ప్రతీ పేదవారికి గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు వీర్ల రమేష్ అన్నారు. శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సుజాతనగర్ మెయిన్‌రోడ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ సునీల్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ... గృహలక్ష్మి పథకం కింద కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు చొప్పున అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన రేట్లు పరిగణలోకి తీసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే మూడు లక్షలు రూపాయలు దేనికీ సరిపోవని అన్నారు. మండల వ్యాప్తంగా రాఘువాపురం సీతంపేట, అంజనాపురం గ్రామాల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ప్రతీ ఒక్కరికీ గృహలక్ష్మి పథకం అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గండమల్ల భాస్కర్, సోలం నాగరత్నమ్మ, శారద, రాములు పాల్గొన్నారు.




## మల్లెలమడుగులో కొనసాగుతున్న వైద్యశిబిరం

అశ్వాపురం,జూన్23,ప్రభాతవార్త.



మండల వైద్యాధికారి సంకీర్తన ఆదేశాలమేరకు మల్లెలమడుగు పంచాయతీలోని సవళ్ళగూడెంలో శుక్రవారం మూడవరోజు ప్రాధమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం కొనసాగింది.వైద్యసిబ్బంది ఇంటింటా ఫీవర్ సర్వే చేపట్టి,జ్వరంతో బాధపడుతున్నవారి రక్త నమూనాలను సేకరించి,మందులు పంపిణీ చేశారు.ఫ్రైడే డ్రై డే పాటించారు.గ్రామంలోని డ్రైనేజీలో నీరు నిల్వవున్న ప్రదేశాలను గుర్తించి టెమోపాస్ చేశారు.ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభత్రల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడి కృష్ణవేణి,సీహెచ్ఓ కాంతమ్మ, ఎంటిఎస్ అరుణ్‌బాబు,ఎంఎల్‌హెచ్‌పి దేవి,ఎఎన్ఎంలు లలితకుమారి, నాగమణి, భవాని,ఆశా కార్యకర్తలు లక్ష్మి,పూర్ణ,సుశీల,కృష్ణవేణి పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



అశ్వాపురం,జూన్23,ప్రభాతవార్త.

భారతీయ జన్‌సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు,భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త,దేశ సమైక్యతకోసం ప్రాణాలర్పించిన డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని శుక్రవారం బీజేపీ మండల కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మొండికుంటలో ఏర్పాటుచేసిన వర్ధంతి కార్యక్రమంలో శ్యామ్‌ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముఖర్జీ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు,అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ కమిటిసభ్యులు ముస్కు శ్రీనివాసరెడ్డి,మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లు లింగారెడ్డి,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గోసుల రాములు,బీఎంఎస్ జెన్కో అధ్యక్షులు భూక్యా వెంకటేశ్వరరావు,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సోమ కృష్ణకుమారి,మండల ఉపాధ్యక్షులు పాటి వెంకటరెడ్డి, నాయకులు పోతోజు మరళి,చలమల్ల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌కూల్చివేతపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు

అశ్వాపురం,జూన్23,ప్రభాతవార్త.

మొండికుంట పంచాయతీ ఆధ్వర్యంలోని షాపింగ్ కాంప్లెక్స్‌ను ఎలాంటి అనుమతులు లేకుండా అధికారపార్టీ అండదండలతో కూల్చివేసిన సర్పంచ్,ఉపసర్పంచ్‌పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ శుక్రవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్,కలెక్టర్ మరియు జిల్లా పంచాయతీ అధికారికి గ్రామస్తులు సంతకాలు చేసిన ఫిర్యాదును అందజేశారు.

# ముఖ్యనాయకులతో మాజీ ఎమ్మెల్యే పాయం ప్రత్యేక సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 23:

పినపాక నియోజకవర్గంలో తమ అనుచరులు,ముఖ్య నాయకులతో పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన ప్రత్యేకంగా ఆయా మండలాల్లో పర్యటించి తనతో పాటు మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు, ముఖ్య నాయకులు, అభిమానులతో భవిష్యత్ కార్యచరణపై చర్చించారు. అన్ని అంశాలపైన వారితో మాట్లాడారు. అందరూ కలిసి కట్టుగా పని చేయాలని నిర్ణయంతీసుకునట్లు, త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు అందుకు



అవసరమైన అన్ని విషయాలతో పాటు పెద్ద ఎత్తు జరిగే సభకు జనసమీకరణపై సమావేశాలు నిర్వహించినట్లు మాజీ ఎమ్మెల్యే పాయం అనుచర వర్గం తెలిపారు.

## రామకృష్ణయ్య హత్యలో సూత్రధారులను వదిలిపెట్టారు..!

**- సీబీఐ, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి**

**-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రామకృష్ణయ్య హత్యలో పాత్రధారులను అరెస్ట చూపెట్టారు కానీ సూత్రధారులను వదిలిపెట్టారని, అధికార పార్టీ అండదండలకు తలొగ్గి వారిమీద కేసు నమోదు చేయకపోతే సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించకపోతే ప్రభుత్వమే దోషిగా నిలబడాల్సి వస్తుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కేసులో అసలుసూత్రధారులు అధికార పార్టీకి సంబంధించిన ఉన్నత వర్గాలకు చెందిన వారే అన్నారు. అది సర్పంచ్‌ల కానుంచి మొదలుకొని సూత్రధారుల్లో ఎమ్మెల్యేకూడా ఉండడానికి అవకాశం ఉన్నదనే విషయం కుటుంబ సభ్యుల అభిప్రాయం అన్నారు. వెంటనే సూత్రధారులను బయటపెట్టి వారిమీద కూడా కేసు నమోదుచేసి ఎస్సీ ఎస్టీ యాక్టు పెట్టి సూత్రధారులను కూడా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ వారి అక్రమంగా నడిపిస్తున్న భూ దందాలను ఎదుర్కొనే విషయంలో ప్రజలను అప్రమత్తం చేసే విషయంలో లేదా రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేసే విషయంలో రామకృష్ణయ్య పాత్ర కీలకమైందన్నారు. రాష్ట్రంలో సంచలనం లేపిన ఒక దళిత ఉన్నతాధికారికి సంబంధించిన హత్య ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే కేసునమోదు చేయడంలేక విచారణకు ఆదేశించడమా ప్రభుత్వం తేల్చుకోవాలని అన్నారు. అదేవిధంగా కుటుంబానికి సంబంధించి చట్టపరంగా రావాల్సిన ఎస్సీ ఎస్టీ చట్టప్రకారం కోటిరూపాయల నిధి మంత్రి సహాయని నుంచి ఇవ్వాలని కోరారు. త్వరలో కమిషన్‌ను డీజీపీని హోంమంత్రిని కలిసి సూత్రదారులకు శిక్షపడేవిధంగా ముందుకు పోతామని ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనకు సిద్ధపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జి ఇనుముల నర్సయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్, ఎంఎస్‌పీ జిల్లా నాయకులు చుంచు రాజు, అల్వాల నర్సింగరావు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కల

స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 23 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసీఆర్‌ను విమర్శించే స్థాయి కాదని జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్‌కేంద్రంలో మండల అధ్యక్షులు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంపత్‌రెడ్డి మాట్లాడారు. గురువారం కాంగ్రెస్ నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి కారణమేమిటని ప్రశ్నించారు. తెలంగాణ ఏవిధంగా అభివృద్ధి చెందిన విషయం కాంగ్రెస్ నాయకుల కళ్లకు కనిపించడం లేదా అని ఎద్దేవా చేశారు. అరవై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి చెందలేదని, తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో మాత్రమే రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. ప్రజాధనం ఎక్కడ దుర్వినియోగం జరిగిందో రుజువు చేయాలన్నారు. కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం ఏ పార్టీకూడా హర్షించలేదని పేర్కొన్నారు. కేసీఆర్ తెలంగాణలో ప్రవేశపెట్టిన పథకాల కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఉన్నాయా అని ప్రశ్నించారు. తెలంగాణ సోనియాగాంధీ ఇవ్వలేదని కొట్లాడి తెచ్చుకున్నామన్నారు. సోనియాగాంధీ వల్లనే 12మంది అమరులయ్యారని, దొంగే దొంగ అన్నట్లు కాంగ్రెస్‌పార్టీ నాయకుల పరిస్థితి ఉందన్నారు. మరోసారి సీఎం కేసీఆర్‌ను విమర్శిస్తే కాంగ్రెస్‌నాయకులను బీఆర్ఎస్ కార్యకర్తలు తరిమికొడతారని హెచ్చరించారు. సమావేశంలో సర్పంచ్‌లు తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీ గుర్రంరాజు, బెల్లపు వెంకటస్వామి, మార్కెట్ వైస్‌చైర్మన్ చల్లాచందర్‌రెడ్డి, తోట సత్యం, మునిగెల రాజు, బాలరాజ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యం

పాలకుర్తి, జూన్ 23 ప్రభాతవార్త :

ప్రజా సంక్షేమమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యమని బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ పాలన పూర్తయి తొమ్మిదేళ్లు పూర్తయిన సందర్భంగా సుపరిపాలనను పురస్కరించుకుని మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా శుక్రవారం మండలకేంద్రంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ఇస్తున్న అనేక సంక్షేమ పథకాలు కేసీఆర్ ప్రభుత్వం తమవిగా చెప్పుకుంటు పబ్బంగ గడుపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు దుంపల సంపత్, నాయకులు కడుదల నిరంజన్, పెనుగొండ సోమేశ్వర్ పాల్గొన్నారు.

# ముమ్మరంగా ఇంటింటికి బీజేపీ

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 23:

మణుగూరు మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికీ బీజేపీ అనే కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల.పట్టణ బీజేపీల ఆధ్వర్యంలో శుక్రవారం నాయకులు ఇంటింటికీ వెళ్లి బీజేపీ ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఆయా పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం భిక్షపతి, ఈసాల వెంకటేశ్వర్లు, చిర్రా సరస్వతి,నాగమణి, తారా ప్రసాద్, కుంజా రామకృష్ణ, లింగపల్లి రమేష్, వెంకన్న, ముత్యాల వెంకటేశ్వర్లు, ప్రశాంత్, కేకే రావు,



రోహిత, జ్ఞానదీప్, మున్నాకుమార్, పల్లపు కిషోర్, భిక్షపతి, రామకృష్ణం రాజు, రవికుమార్, మురళి, అలివేలు, సుధారాణి, శిరిష, లావణ్య, సునీత, ఇమ్మాని నాగేషు, మిట్టపల్లి శ్యామ్‌కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

-బలిదాన్ దివాస్..

మణుగూరు మండల బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం బారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిధాన్ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు పాల్గొని వారిని స్మరించుకుంటూ ఘనంగా నివాళిలు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో కుంజా రామకృష్ణ, పల్లపు కిషోర్, భిక్షపతి, రామకృష్ణం రాజు, రవికుమార్, మురళి, అలివేలు, సుధారాణి, శిరిష, లావణ్య, సునీత, ఇమ్మాని నాగేషు, మిట్టపల్లి శ్యామ్‌కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కేసీఆర్ జాగీర్ కాదు

## - ఎల్లన్న వర్థంతి సభలో పోటు

ఇల్లెందు, ప్రభాతవార్త : తెలంలగాణ వస్తే ప్రజాస్వామ్యం ఉంటుందని కొట్లాడి తెచ్చుకుంటే తెలంగాణను కేసీఆర్ జాగీర్‌లా మార్చుకొని ప్రజాస్వామ్య హక్కులను కొల్లగొడుతున్నారని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. ఇల్లెందు పట్టణం ఎల్లన్న మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఎల్లన్న 27వ వర్థంతి సభలో ఆయన పాల్గని మాట్లాడారు. ఎల్లన్న వర్థంతి సభ ప్రారంభానికి ముందు స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య జెండా ఆవిష్కరిణ చేసి అనంతరం కార్యకర్తలు ఎల్లన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభ ప్రారంభానికి ముందు అమరవీరుల సంతాపం ప్రకటించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పోటు రంగారావు మాట్లాడుతూ తెలంగాణ కోసం త్యాగాలు చేసింది ఒకరైతే బోగాలు మరొకరు అనుభవిస్తున్నారని అన్నారు. ఆనాడు తెలంగాణ వ్యతిరేకులుగా ఉండి నేడు తెలంగాణ మంత్రలై అధికారం చలాయిస్తూ తెలంగాణ సంపాదనను దోచుకుంటున్నారని అన్నారు. కేసీఆర్ ప్రజల సమస్యలు వినడానికి సమయం కేటాయించకుండా ఎవరికి దొరకకుండా మాట్లాడటానికి అనుమతి ఇవ్వకుండా ఉండే ఏకైన



ముఖ్యమంత్రి కేసీఆర్ అని విమర్శించారు. ఆత్మగౌరవ తెలంగాణ కోసం నిజమైన ప్రజాస్వామ్య తెలంగాణ హక్కుల కోసం పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇక దేశంలో మోదీ భారత దేశంలో అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటుకరిస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ ఆర్థిక విధానాలను కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా మార్చుటూ పట్టపగలే బ్యాంకులను లూటీ చేసి దొంగలకు గొడుగు పడుతున్నారని అన్నారు. గుజరాత్‌లో జరిగిన నరమేదపు రక్తపు మడుగులో నుంచి దేశానికి ప్రధానమంత్రి అయి అదే వారసత్వాన్ని నేడు మణిపూర్‌లో తెగల మధ్య నరమేదాన్ని సృష్టిస్తున్నారని తెలిపారు. ప్రశ్నిస్తే జైలుపాలు చేస్తున్నారని, 75 ఏళ్ల కాలంలో ఏనాడూ లేని విధంగా ఒక తెగమీద మరో తెగ దాడులను ప్రోత్సహిస్తూ నరమేదం సృష్టిస్తూ ఫాజిజం విధానాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఏ మతమైనా ఏ జాతైనా ఒకరి మీద ఒకరు ప్రమే తత్వాన్ని కలిగి ఉండాలని, దేశంలో సోషలిస్టు విధానాల



మూలంగానే సాధ్యమని సోషలిస్ట్ రాజ్యం సాధించే లక్ష్యసాధనలో ఎల్లన్నతో పాటు అనే మంది విప్లవాన్ని కోరుకొని తమ రక్తాన్ని చిందించారని, ఆ అమరవీరుల ఆశయాలను సాధజంచేందుకు విప్లవకారులు దీక్షబూని విప్లవ క్రమశిక్షణను పాటిస్తూ ప్రజా పోరాటాలను నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభకు ఎల్లన్న జీవిత సహచరి చంద్ర అరుణ అధ్యక్షత వహించగా, ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, కెచ్చల రంగారెండి, సాయం చిన్నచంద్రన్నలు మాట్లాడారు. కార్యక్రమంలో గోకినపల్లి వెంకటేశ్వర్లు, జగ్గన్న, నాయిని రాజు, మాచర్ల సత్యం, బోస్, యాకూబ్ షావలి, ముద్దా బిక్షం, జాటోత్ కృష్ణ, ఈసం శంకర్, పూనెం కుమార్, అజ్మీర బిచ్చా, యదళ్లపల్లి సావిత్రి, డీవీబి చారి, బుర్ర వెంకన్న, వాంకుడోత్ అజయ్, ఆవుల కిరణ్, కోరం శాంతయ్య, గంగాధర భాస్కర్, శ్రీరామ్ కోటయ్య, పాయం వెంకన్న, కాంపాటి పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం అసవులు బాసిన విప్లవ యోధుడు ఎల్లన్న

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : పేదల కోసం అసువులు బాసిన విప్లవ యోధుడు చంద్ర కృష్ణమూర్తి (ఎల్లన్న) అని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఆవునూరి మధు అన్నారు. ఇల్లెందులోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో శుక్రవారం కొక్కు సారంగపాణి అధ్యతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1996 జూన్ 23న ఉమ్మడి వరంగల్ జిల్లా పాకాల కొత్తగూడ మండలం లడాయిగడ్డ వ్ద పోలీసుల బూటకపు ఎన్‌కౌంటర్లో ఎల్లన్న అమరత్వం చెందారని తెలిపారు. భూమి, భుక్తి, విముక్తికై అవకాశవాద రవిజనిజాన్ని, మితవాద అతివాదా పంథాని తీవ్రంగా వ్యతిరేకించి, ప్రతిఘటన పోరాట పంథాని బలపరిచి ఆ విప్లవ పంథాలో



ప్రతిఘటన యుద్ధంలోనే మరణించారని కొనియాడారు. ఎల్లన్న ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ గిరిజన సమస్యలపై జరుగుతున్న దోపిడీ, పీడిత గిరిజన ప్రజలని చైతన్యం చేసి వారి హక్కుల కోసం పోరాటం చేసి గొప్ప విప్లవ కారుడని, ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలో లక్షలాది ఎకరాల పోడు భూమిని కొట్టించి పేదలకి పంచి పెట్టిన వీరుడని అన్నారు. పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ అవసరాల రీత్యా ఉమ్మడి రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పనిచేసి పార్టీని విస్తరించారని తెలిపారు. ఆయన ఆశయసాధనకై ప్రతి ఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, నాయకులు యాకన్న, గౌని నాగేశ్వరరావు, కందగట్ల సురేందర్, డి.ప్రసాద్, వై.ప్రకాష్, భట్టు ప్రసాద్, తోడేటి నాగేశ్వరరావు, ఉమ, పొడుగు నరసింహారావు, సాగర్, చింతా నరసింహారావు, రంగన్న, శేఖర్, నాగేశ్వరరావు, ఎట్టి నరసింహారావు, కె.వెంకటేశ్వర్లు, సర్పంచులు బానోతు సంతు, వాంకుడోత్ శ్రీను, మోకాళ్ల కృష్ణలు పాల్గొన్నారు.

## నవోదయ సీటు సాధించిన అభ్యాస్ విద్యార్థిని

తొర్రూరు రూరల్, జూన్23, ప్రభాతవార్త

దేశంలోనే అత్యున్నతస్థాయి పాఠశాలలైన నవోదయ పాఠశాలలో అర్హత సాదించిన విద్యార్థిని డ్యాగ నైతికను అభ్యాస్ స్కూల్ కరస్పాండెంట్ నరేష్‌రెడ్డి అభినందించారు. నర్సరీ నుండి 5వ తరగతి వరకు మా పాఠశాలలో చదివిన నైతిక నవోదయలో సీటు సాదించడం సంతోషకరంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాదించాలని ఆమె తల్లిదండ్రులు డ్యాగ ఉదయ్‌కుమార్, అనితలను అభినందించారు.

భవిష్యత్తులో ఎలాంటి సహాయమైన చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సుమలత, ఇంచార్జ్ శివకుమార్, ఉపాధ్యాయులు యాకుబ్‌పాషా, డాక్టర్ షేక్అలీ, సుభాష్, విజయ్, రాకేష్, మౌనిక, ప్రశాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 6 నుంచి నిరవదిక సమ్మె

తొర్రూరు రూరల్, జూన్23, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 46వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది నిరవధికసమ్మెలో దిగుతున్నారని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి తెలిపారు. శుక్రవారం ఎంపిడివో కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేశారు. రాష్ట్రముఖ్యమంత్రి గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామిలు అమలుచేయని కారణంగా సమ్మె చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో బీకు, గుండాల సోమనర్సయ్య, యాకయ్య, సందీప్, ప్రశాంత్, వెంకన్న, వీరు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రెండు ఆవులు మృతి



మరిపెడ, జూలై23, ప్రభాతవార్త

విద్యుత్‌ఘాతంతో రెండు ఆవులు మృతిచెందిన సంఘటన మండలం లోని ఎల్లంపేట శివారు సోమ్లతండాలో శుక్రవారం చోటుచేసుకుంది. తండాకు చెందిన భూక్య పాప, అజ్మీర సురేష్‌లకు చెందిన రెండు ఆవులు మేత కొరకు తండా సమీపంలోని బీడులోకి వెళ్లాయి. ఆవులు మేత మేస్తున్న సమయంలో కిందికి వాలి ఉన్న విద్యుత్‌వైర్లు ఆవులకు తగిలి అక్కడికక్కడే మృతిచెందాయి. వీటి విలువ సుమారు ఒక్కోదానికి రూ.75 వేలు ఉంటుందని తెలిపారు. ఒకేసారి రెండు ఆవులు మృతిచెందడంతో బాధిత కుటుంబాలు శోకసముద్రంలో మునిగి పోయాయి. పేదవారు కావడంతో ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని తండావాసులు కోరుతున్నారు.




## ఎల్‌వోసీ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



ఇల్లెందు, ప్రభాతవార్త : నియెూజకవర్గంలోని బయ్యారం మండలం ఉప్పలపాడు నర్సితండాకి చెందిన భూక్యా గోపీచెంద్‌కు సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.లక్ష ఎల్‌వోసీ చెక్కును ఇల్లెందు ఎమ్మెల్యే హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్లో శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ సీఎం సహాయనిధి కింద అందించే సహాయం సద్వినియోగం చేసుకోవాలని, ఆపద సమయాల్లో వైద్య ఖర్చుల నిమిత్తం ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలను కాపాడేందుకు ప్రభుత్వం సీఎం సహాయ నిధికింది చికిత్సకు తగిన ఆర్థిక సహాయం చేస్తుందని ఎమ్మెల్యే వివరించారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### ట్రైనీ ఐపిఎస్ శేషాద్రినిరెడ్డి

కొండమల్లేపల్లి, జూన్ 23 ప్రభాతవార్త

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సదరు వ్యక్తులు ఎంతటి వారైన సరే కఠినచర్యలు ట్రైనీ ఐపిఎస్ శేషాద్రినిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సందర్శించి మండలంలో శాంతిభద్రతల విషయంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలు, దొంగతనాలు, నేరాల కట్టడిలో అనుసరిస్తున్న విధాలు తదితర అంశాల గురించి స్థానిక ఎస్ఐ వీరబాబుతో వివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల దేవరకొండ రడ్డులో ఓ ఇంట్లో జరిగిన చోరీ విషయమై నేరుగా ఆఇంటికి వెళ్లి పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతిభద్రతల భంగం కలిగించే విషయంలో ఎంతటి వారైనా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సూచించారు. కొండమల్లేపల్లి నాలుగురోడ్ల కూడలి అయినందున ట్రాఫిక్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట ఐడి పార్టీ హేమనాయక్, పిసి భాస్కర్ తదితరులున్నారు.

## ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీ ఎన్నిక

కొండమల్లేపల్లి, జూన్ 23 ప్రభాతవార్త

ఎంఆర్‌పిఎస్ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని గాజీనగర్ గ్రామపంచాయితీ ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పేట రమేష్; ఉపాధ్యక్షుడిగా బూడిగపాక రవి, ప్రధాన కార్యదర్శిగా వంగూరి లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా పేట రాజు ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఎం.గోపాల్, అంకూరి నాగరాజు, మారేపల్లి యాదగిరి పాల్గొన్నారు.

## టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్‌గా కృష్ణయ్య

దేవరకొండ,23జూన్,ప్రభాతవార్త:

దేవరకొండ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్‌గా వస్కుల కృష్ణయ్యను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియామక పత్రాన్ని జారీ చేశారు. శుక్రవారం కృష్ణయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో టిడిపి బలోపేతం కోసం అహర్నిషలు కృషి చేస్తానని, పార్టీకి పూర్వవైభవం తీసుకువస్తానని అన్నారు. పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి తనకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించడం జరిగిందని, పార్టీ తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతలను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీ నిబంధనలను పాటిస్తూ పార్టీకోసం శక్తి వంచనలేకుండా గ్రామ స్థాయినుండి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళతానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ జాతీయ అధ్యక్షులు మాజి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ,టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర, జిల్లా , నియోజకవర్గ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్‌షాక్‌తో కాడేద్దు మృతి

నెల్లికుదురు, జూన్23, ప్రభాతవార్త

ప్రమాధవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై కాడెద్దు మృతిచెందిన సంఘటన శుక్రవారం నైనాల గ్రామంలో చోటుచేసుకుంది. రైతు నాయిని శ్రీపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ట్రాన్స్‌ఫార్మర్ సమీపాన ఎద్దు మేత మేస్తున్న క్రమంలో ప్రమాధవశాత్తు ఎర్త్‌వైర్‌కు విద్యుత్తు ప్రసారం కావడంతో షాక్‌కు గురైన కాడెద్దు అక్కడికక్కడే మృతిచెందిందన్నారు.

## కామేపల్లిలో 15రోజుల పాటు ఉచిత శిక్షణ

### లేబర్ కార్డు కలిగి 45ఏళ్ళ లోపు వారు సద్వినియోగం చేసుకోవాలి

*కామేపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :*

లేబర్ కార్డు ఉండి 45సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారికి కామేపల్లి రైతు వేదికలో సోమవారం నుండి 15రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఖమ్మం ఎన్ఏసీ అసిస్టెంట్ డైరెక్టర్ ఎండి హసీబ్,కామేపల్లి ఎంపిడివో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు.తాపిమేస్త్రీ, పెయింటింగ్, ప్లంబింగ్, ఎలక్ట్రిషియన్, రాడ్ వెండింగ్‌ల కోర్సులలో 15రోజులు ఉచిత శిక్షణ ఇచ్చి అనంతరం రూ.4,500లు స్టయిఫండ్‌తో పాటు శిక్షణ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ శిక్షణలో ఉచితంగా భోజనం, టీ, బ్యాగు, టి షర్టు,హెల్మెంట్, పెన్, బుక్ ఇవ్వడం జరుగుతుందన్నారు.శిక్షణ పొందగోరు వారు ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, లేబర్ కార్డు జిరాక్స్‌తో పాటు 3చిన్న సైజ్ ఫోటోలతో కామేపల్లి రైతు వేదికకు హాజరు కావాలన్నారు. పూర్తి వివరాలకు... 9440242942, 9676129769లను సంప్రదించాలన్నారు.

## విద్యుత్ అదాలత్‌లో అక్కడికక్కడే సమస్యలు పరిష్కారం: ఎఇ



*కామేపల్లి, జూన్ 23 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామంలో కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యుత్ శాఖాధికారులు విద్యుత్ సమస్యలపై, బిల్లులు హెచ్చుతగ్గులపై విద్యుత్ శాఖ అదాలత్‌ను శుక్రవారం నిర్వహించారు.ఈ గ్రీవెన్స్‌లో వినియోగదారుల సమస్యలను అడిగి తెలుసుకుని సాధ్యమైనంత వరకు వెంటనే వారు పరిష్కరించారు.మరికొన్ని సమస్యలపై ధరఖాస్తులు కూడా స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ లకావత్ సునీత,విద్యుత్ ఈఆర్‌వో అధికారులు రాజసింహ,శామ్యూల్‌రాజ్, సబ్ ఇంజనీర్ రేవతి,లైన్ ఇన్స్‌పెక్టర్ కె.శంకర్,లైన్‌మెన్ ముడిక శ్రీనివాస్, జెఎల్ఎం బి.నాగేశ్వరరావు, వినియోగదారులు,గ్రామస్తులు,ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం

*కామేపల్లి, జూన్ 23 ప్రభాతవార్త:*

ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ అన్నారు.మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా శుక్రవారం కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించిన్నట్లు ఆయన తెలిపారు.వచ్చే ఎన్నికల్లో బీజేపీని ప్రజలు ఆశీర్వదించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలి



*అశ్వారావుపేట రూరల్, జూన్ 23 ప్రభాతవార్త:*

నిరుపేదలకు ప్రభుత్వం పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక డిమాండ్ చేసింది. శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొని సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిటికి అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేధలకు 125 చదరపు గజాల ఇంటి స్థలం మంజూరి చేయాలని, పేదలందరికి డబుల్‌బెడ్ రూమ్ గృహాలు ఇవ్వాలని కోరారు. ఇండ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5.5లక్షలు ఆర్థిక సహాయం చేయలాని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పిట్టల అర్జున్, బి చిరంజీవి, జగన్నాధం, వెంకటేశ్వర్లు, మురళి, సీతారామయ్య, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ ఆలయంలో అషాడ మాస ప్రత్యేక పూజలు

### శాకాంబరి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

*అశ్వారావుపేట రూరల్, జూన్ 23 ప్రభాతవార్త*



మండల పరిధిలోని గుర్రాలచెర్వు వద్ద స్వయంభుగా వెలసిన శ్రీశ్రీశ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి శుక్రవారం భక్తులు ఆషాడ మాస ప్రత్యేక పూజా కార య్రకమాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆలయంలో పలు రకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించగా అమ్మవారు భక్తులకు శాకాంబరి దేవి అలంకరణలో దర్శనమివ్వడం జరిగింది. ఆషాడ శుక్రవారం పురష్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా ఈనెల 25న ఆదివారం అమ్మవారికి ఆషాడమాస బోనాలు కార్యక్రమం జరపబడునని భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆలయ ధర్మకర్త, కమిటి సభ్యులు కోరారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*అశ్వారావుపేట రూరల్, జూన్ 23 ప్రభాతవార్త:*

నేడు అనగా శనివారం అశ్వారావుపేట మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్‌శాఖ ఎడిఇ బి వెంకటేశ్వర్లు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని వినాయకపురం సబ్‌స్టేషన్‌లో 33/11కెవి లైన్ మరమ్మత్తుల నేపథ్యంలో వినాయకపురం, నారాయణపురం, గంగారం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 7గంటల నుండి మద్యాహ్నం 12గంటల వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కావున వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.




## నవోదయ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చాటిన మండల విద్యార్థి

*అన్నపురెడ్డిపల్లి, జూన్ 23, ప్రభాతవార్త*



జవహర్ నవోదయ విద్యాసంస్థల్లో 6 వ తరగతిలో ప్రవేశం కొరకు ఏప్రిల్ నెలలో నిర్వహించినపరీక్షలో మండల విద్యార్థి ప్రతిభ కనబరిచాడు. బుధవారం వెలువడిన ఈ ఫలితాలలో మండల పరిధిలోనిరాజాపురం గ్రామానికి చెందిన జోరీగ రోహిత్ కుమార్ 38 వ ర్యాంక్ సాధించి అందరి మన్ననలు అందుకుంటున్నాడు.వేలకు వేలు ఖర్చుపెట్టి తమ పిల్లలను నవోదయ విద్యాసంస్థలో చేర్చాలని ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నా కనీసంఉత్తీర్ణత కూడా కావటం లేదని, ప్రస్తుత విద్యావిధానం డబ్బుతోనే ముడిపడి ఉందని పలువురు విద్యార్థుల తల్లితండ్రులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. మారు మూల గ్రామంలోని శ్రీచైతన్య విద్యాలయంలో ఎటువంటి శిక్షణ లేకుండా, చదవాలనే ఆశయంతో, తల్లి తండ్రుల ప్రోద్భలంతో ఇలా ర్యాంకు సాధించటం హర్షించతగ్గ విషయమన్నారు.

## రాష్ట్ర ఛాంపియన్‌షిప్ పోటీల్లో మండల విద్యార్థి



*అన్నపురెడ్డిపల్లి, జూన్ 23 , ప్రభాతవార్త*

తొమ్మిదవ తెలంగాణా రాష్ట్ర షూటింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో మండల పరిధిలోని గుంపెన కొత్తూరుగ్రామానికి చెందిన ఇంటర్ ప్రధమ సంవత్సర విద్యార్థి రియాన్ పఠాన్ (16) ప్రతిభ కనబరిచి "బెస్ట్ ఆఫ్ కమింగ్ షూటర్"అవార్డును అందుకున్నాడు. రైఫిల్ షూటింగ్ పై ఆసక్తితో తండ్రి రహీం పఠాన్ ఎన్నో పథకాలను సాధించారు. ఈ సందర్భంగా రహీం మాట్లాడుతూ తన కుమారునికి కూడా షూటింగ్ పై ఆసక్తి ఉండటంతో తెలంగాణా ప్రభుత్వం ఈ నెల 14 నుండి 21 వరకు హైదరాబాద్‌లో నిర్వహించిన తొమ్మిదవ రాష్ట్ర స్థాయి షూటింగ్ పోటీలలోఇన్ ఎయిర్, స్మాల్ బోర్ అండ్ షార్ట్ గన్ ఈవెంట్స్‌లో "ఆస్పరిన్ షూటర్" స్థానాన్ని దక్కించుకున్నాడని, 50 మీటర్లరైఫిల్ ప్రోన్ జూనియర్ విభాగంలో అర్హత సాధించి కేరళలో జరుగబోయే "ప్రీ నేషనల్" (సౌత్‌జోన్) లో చోటుదక్కించుకున్నాడని తెలియజేశాడు. కేవలం మూడు రోజులు మాత్రమే ట్రైనింగ్ తీసుకుని తండ్రిని మించిన తనయుడిగాఅవార్డులు గెలుచుకోవటం ఆనందంగా ఉందని, తెలంగాణా షూటర్స్ అందరినీ ఆదరిస్తూ, ప్రోత్సహిస్తూ ముందుకు నడుపుతున్న తెలంగాణా రైఫిల్ అసోషియేషన్ జాయింట్ సెక్రటరీకి, కోచ్‌లకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## యువభారత్ శక్తి ఫౌండేషన్ ఆర్థిక సహాయం

*దమ్మపేట, జూన్ 23 ప్రభాతవార్త:*



అనారోగ్యంతో బాధపడుతున్న దమ్మపేట అర్బన్ కాలనీకి చెందిన యువకునికి యువభారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సహాయం చేశారు. అర్బన్ కాలనీకి చెందిన సాకినక పవన్ కుమార్ గత కొన్ని రోజులుగా కాన్సర్ ట్యూమర్, లంగ్స్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతూ హైదరాబాద్‌లోని బసవతారకం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. చికిత్స చేయించుకోవడానికి డబ్బులు లేక ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్న విషయాన్ని తెలుసుకున్న యువభారత్ శక్తి ఫౌండేషన్ అందరి సహాయ సహకారాలతో సోషల్ మీడియా ద్వారా రూ.1.20లక్షలు సేకరించారు. వీటిని సభ్యులు స్వయంగా హాస్పిటల్‌కు వెళ్ళి పవన్ తల్లికి అందజేశారు.

## దశాబ్ది ఉత్సవాల పేరుతో దగా చేసిన బీఆర్ఎస్ సర్కార్: మల్లిబాబు

*కామేపల్లి, జూన్ 23 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు వెచ్చించి పార్టీ ప్రచార కార్యక్రమాలను నిర్వహించిందని కామేపల్లి మాజీ జడ్పీటీసీ సభ్యులు,పొంగులేటి అనుచరుడు,డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆరోపించారు.శుక్రవారం కామేపల్లి మండలం పండితాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు.ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు దశాబ్ది దగా అని విమర్శించారు. కేజీ నుంచి పీజీ ఉచిత నిర్బంధ విద్య, ఫీజ్ రీయంబర్స్‌మెంట్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, దళిత కుటుంబాలకు 3ఎకరాల భూమి, పోడు భూములకు పట్టాలు, రైతు రుణమాఫీ, ముస్లింలకు 12శాతం రిజర్వేషన్లు, గిరిజనులకు 12శాతం రిజర్వేషన్లలో సర్కార్ పూర్తిగా

వైఫల్యం చెందిందని అన్నారు.కేసీఆర్ పైశాచిక ఆనందం కోసమే బీసీ బందు అది కూడా సమగ్ర సర్వేలాంటిదే అన్నారు.నార్త్ కొరియా అధ్యక్షుడు



కిమ్ జాంగ్ ఉన్ ప్రజలను ఇబ్బందుల పాలు చేసి పైశాచికానందం పొందినట్లుగానే ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా దళిత బందు ఇచ్చినట్లుగానే బీసీ బందు ఇస్తానని మాయ మాటలు చెప్పి చివరికి రూ.లక్ష ఇవ్వటానికి సవాలక్ష కండిషన్లు పెట్టి అర్ధం పర్ధం లేని సర్టిఫికెట్ల కోసం డెడ్ లైన్ పెట్టి ఆఫీసుల చుట్టూ రేయింబగుళ్ళు పడిగాపులు కాస్తు బీసీ లందరూ అష్టకష్టాలు పడుతుంటే చూసి కేసీఆర్ సరదాగా పైశాచికానందం పొందటానికి అలవాటు పడ్డాడని మండిపడ్డారు.

అయిననూ ఒక్కశాతం మందికి కూడా బీసీ బంధు ఇచ్చే పరిస్థితే లేదన్నారు.గతంలో కూడా కుటుంబ సమగ్ర సర్వే అని ఒకే ఒక్క రోజులో ఎవరి ఇండ్లలో వారే ఉండి వివరాలు రాయించుకుంటే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇండ్ల జాగాలు భూములు లోన్లు ఇస్తామని కేసీఆర్ ప్రకటించగానే బ్రతుకుతెరువు కోసం దేశం నలుమూలలలో ఉన్న తెలంగాణ ప్రజలందరూ ఒకే రోజు వ్యయ ప్రయాసలకోర్చి రైళ్ళలో, బస్సులలో అష్ట కష్టాలు పడుతూ సర్వేలో పాల్గొంటే ఒక్కరి కంటే ఒక్కరికి కూడా లబ్ది జరగలేదని లక్షలు ఖర్చు పెట్టి కుటుంబ సమగ్ర సర్వే చేయించాడని, అలాంటితే ఈ బీసీ బందు అన్నారు.బీసీ కులాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, ముస్లీం, మైనార్టీ వర్గాల వారిని కూడా కేసీఆర్ పైశాచిక ఆనందం పొందటానికి చెప్పే బూటకపు మాటలను పచ్చి మోసాలను ప్రతిపక్ష పార్టీలు గాని ఎమ్మెల్యేలు గాని ఖండించకపోవడం దురదృష్టకరమన్నారు.ఈ సమావేశంలో మేకల మల్లిఖార్జునరావు, బానోత్ నర్సింహనాయక్, శీలం మల్లయ్య, మేకపోతుల మహేష్, పాటిబండ్ల ప్రసాద్, భూక్యా నాగేంద్రబాబునాయక్, బి.నాగరాజు, గుండ్ల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబాలో క్రీడా స్థలం ఏర్పాటు

-ఎస్ఐ చొరవతో దీర్ఘకాలిక సమస్య పరిష్కారం

కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 23

అధికారులు ప్రభుత్వ నిర్మాణాలు చేపట్టేటప్పుడు స్థలం ఎంపికలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం నిర్మాణాలు పూర్తి అయిన తరువాత వాటిలోకి వరద నీరు చేరడం పరిపాటి అయింది. కారేపల్లిలో కస్తూరి బా విద్యాలయంలో కోట్లాది రూపాయల వ్యయంతో హైస్కూల్, జూనియర్ కాలేజి ఏర్పాటు చేసారు. వర్షాకాలం వస్తే వరద నీరు నిల్వ ఉండటంతో పాటు బాలికలు నానా ఇబ్బందులు పడుతుండేవారు. ఈ సమస్య జటిలంగా ఉన్నా అధికారులెవ్వరూ సరైన చర్యలు



చేపట్టకపోవడంతో ప్రతి సంవత్సరం బాలికల విద్యకు ఆటంకంగా మారుతుంది. ఈ క్రమంలో కస్తూరిబా విద్యాలయం స్పెషల్ ఆఫీసం రూన్నీ సౌజన్య అధికారులకు సమస్యలను విన్నవించటం వాటిని పరిష్కరించటానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం షరా మామూలే అయింది. దీంతో కారేపల్లి ఎస్ఐ పుష్పాల రామారావుకు విద్యార్థుల సమస్యలను



తెలిపారు. కనీసం సాయంత్రం వేళలో ఆటలు ఆడుకోవటానికి కూడా ఆటస్థలం లేకపోవడం సమస్యను దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో ఎస్ఐ చొరవతో పలువురి సహకారంతో పాఠశాల ఆవరణ చుట్టూ మట్టిని తోలించి రోలర్ ద్వారా ఆట స్థలాన్ని ఏర్పాటుచేయగలిగారు. దీంతో సంవత్సరాల తరబడి ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల కడగండ్లు ఎట్టకేలకు పరిష్కార మార్గాన్ని చూపాయి. అధికారులు విధుల నిర్వహణలో తమ వంతు సమాజసేవ అందివ్వాలనే ఆశయం బావి తరాలకు ఉపయోగకరంగా మారుతుంది.




## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా చాయాదేవి



కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 23

మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా ఈసాల ఛాయాదేవిని నియమిస్తూ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు నియామక పత్రాన్ని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య సమక్షంలో అందజేసారు. గతంలో పార్టీ తరపున చురుకుగా పాల్గొంటూ ఎంపిటిసికి పోటీ చేయడంతోపాటు పార్టీ కార్యకలాపాల్లో చాయదేవి చురుకుగా పాల్గొన్నారు. ఛాయాదేవి మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన బాధ్యతను నిర్వహిస్తూ పార్టీ ఉన్నతికి కృషి చేస్తానని చెప్పారు. గత 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొన్నా రన్నారు. రైతుల సమస్యలు, సిలిండర్ ధర పెంపుదలతోపాటు పలు సమస్యలను కాంగ్రెస్ పార్టీయే పరిష్కరిస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. చాయాదేవి కి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, దారావత్ భద్రునాయక్ మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, సురేందర్ మణియార్ , ఎంపిటిసి భూక్యా పార్వతి, ఈసాల వెంకటేశ్వర్లు, గుళ్ల జగన్నాధం, బూక్యా పద్మ, పోలగాని శ్రీను, ఒం బూబ్, గమ్మిడి నరసింహారావులు అభినందనలు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల వసతులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 23

సింగరేణి మండలం విశ్వనాధపల్లి హైస్కూల్‌లో ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను ఖమ్మం జిల్లా అడిషినల కలెక్టర ఎన్. మధుసూదన్ శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల నిర్వహణ, వసతుల ఏర్పాటును చూసి అదికారులకు ఆదేశాలు అందజేసారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. హైస్కూల్‌లో విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన తరువాత విద్యార్థులతో కలసి భోజనం చేసారు. నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ శ్రీనివాస్, రెవిన్యూ సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నమ్మిన సిద్ధాంతాల కోసం ప్రాణాలర్పించిన ఎల్లన్న

కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 23



ప్రజా ఉద్యమాలలో మమేకమై ప్రాణాలర్పించిన దళపతి ఎల్లన్న ప్రజల హృదయాలలో చిరస్థాయిగా ఉంటారని ఎన్డి చంద్రన్న వర్గం నేతలు అన్నారు. ఎల్లన్న 27వ వర్ధంతి సందర్భంగా పోలం పల్లిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కార్యదర్శి గుగులోతు తేజానాయక్ మాట్లాడుతూ ఎన్‌కౌంటర్‌లో ఎల్లన్న చనిపోయి నేటికి 27 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ కార్యక్రమంలో రావుల నాగేశ్వరరావు, సత్తిరెడ్డి, సక్రునాయక్, సుధాకర్, హరిదాస్, జి రాము

## మాజీ పొంగులేటి బహిరంగ సభను జయప్రదం చేయాలి



కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 23

కారేపల్లిలో గల వైఎస్ఎన్ గార్డెన్‌లో పొంగులేటి అబిమానులు శుక్రవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసారు. ఈ సమావేశంలో పొంగులేటి వర్గీయులు బొర్రా రాజశేఖర్, బానోతు విజయాబాయిలు మాట్లాడుతూ జులై 1 లేదా 2 తేదీలో రాహుల గాంధీ సమక్షంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నాయకత్వంలో కాంగ్రెస్‌లో చేరేందుకు జనసమీకరణ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మండలం నుండి భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా చూడాలని తమ అనుచరులకు తెలిపారు. ఈ కార్య క్రమంలో నాయకులు గుమ్మా రోశయ్య, గుగులోతు శ్రీను నాయక్, ఇమ్మడి తిరుపతిరావు, అజ్మీర నరేష్‌నాయక్, మల్లెల నాగేశ్వరరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కామేపల్లి పీహెచ్‌సీలో సాధారణ ప్రసవం

కామేపల్లి, జూన్ 23 ప్రభాతవార్త:



కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఉదయం సాధారణ ప్రసవం జరిగిందని డాక్టర్ నెల్లూరి చందన తెలిపారు. ముచ్చర్లకు చెందిన ఎం.లావణ్య కాన్పు కొరకు వైద్యశాలకు రాగా సాధారణ ప్రసవం చేశారు.తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు.తల్లికి కేసీఆర్ కిట్టును అందించి పుట్టిన బిడ్డకు అవసరమైన టీకాలు వేశారు.సర్కార్ వైద్యసేవలను,ప్రభుత్వ ప్రోత్సహకాలను గర్భిణీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ చందన ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ పుష్పలత,వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో భారీ వర్షం

కామేపల్లి, జూన్ 23 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో శుక్రవారం భారీ వర్షం కురిసింది.ఆకాశం ఒక్క



సారిగా మేఘావృతమై వర్షం కురవడంతో వాతావరణం చల్ల బడటంతో ప్రజలు వేసవి తాపం నుండి ఉపశమనం పొందారు. వర్షం రాకతో రైతన్నలు, వ్యవసాయ కూలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పత్తి విత్తనాలు విత్తిన రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.వ్యవసాయ పనులు ముమ్మరం చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.వర్షం రాకతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.రైతులు మండలంలో వ్యవసాయ పనులను నెలరోజుల క్రితమే ప్రారంభించారు.వరుణుడు వారిని వెక్కిరిస్తూనే ఉన్నాడు.దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులకు నైరుతి రుతుపవనాలు ప్రవేశించడంతో ఆశలు చిగురిస్తున్నాయి.గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని సంబంధితఅధికారులు అంచనా వేస్తున్నారు

## దెందుకూరు హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలి

వైరా,జూన్23,ప్రభాతవార్త:

విద్యార్థులకు విద్యను బోధించాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు దళిత విద్యార్థులు బడికి రావద్దని బయటికి పంపి దళితులకు చదువు వద్దని దళితులు కూలి పని చేసుకొని బ్రతకాలని, దళిత విద్యార్థులకు చదువు అవసరం లేదని కించపరిచి మాట్లాడిన నారాయణదాసు హెచ్ఎంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహాజన సోషలిస్ట్ పార్టీ వైరా మండల కమిటీ డిమాండ్ చేస్తుంది. స్వాతంత్ర్యం దేశంలో కుల వివక్షత కొనసాగుతుందని మధిర మండలంలో జరిగిన సంఘటనపై దళిత ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి విద్యాశాఖ అధికారులు హెచ్ఎంపై చర్యలు తీసుకొని తక్షణమే దెందుకూరు గ్రామం జెడ్పిఎస్ఎస్ హెచ్ఎం నారాయణదాసు నస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ కారుమంచి వెంకన్న, కంచర్ల వెంకటేశ్వర్లు, కరిశ రమేష్, ఎంఎస్‌పి వైరా టౌన్ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయి మందిరంలో 29వ గురుపౌర్ణమి వేడుకలు



వైరా,జూన్23,ప్రభాతవార్త:

వైరా సుందరయ్యనగర్‌లోని శ్రీషిరిడి సాయి మందిరంలో 29వ గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు మందిర కమిటీ అధ్యక్షులు పొడపాటి నాగేశ్వరరావు, సెక్రటరీ రాయల నారాయణరావు, కోశాధికారి లగడపాటి బోస్, మాదినేని ప్రసాద్, మిద్దె సుబ్బారావు తెలిపారు. గురుపౌర్ణమి వేడుకల సందర్భంగా 23వ తేదీ నుండి జులై 7వ తేదీ వరకు ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 23వ తేదీన షిరిడి సాయిబాబా మందిరంలో 25మంది భక్తులు దీక్ష తీసుకున్నారని తెలిపారు. బాబాకు పాలాభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు, గోపూజ, తుని పూజ, అఖండ దీపారాధన, లక్ష్మీగణపతి హోమం, సాయి హోమం, షిరిడి సాయి మందిరంలో నిర్వహించామని తెలిపారు. ప్రతిరోజు జరిగే పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## గొల్లపూడి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారం



వైరా,జూన్23,ప్రభాతవార్త:

లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో వివాహ వార్షికోత్సవం జరుపుకున్న లయన్ చెరుకూరి శ్రీనివాసరావు, అరుణ పెళ్లిరోజు పురస్కరించుకొని గొల్లపూడి వృద్ధాశ్రమంలో వృద్ధులకు మీల్స్ ఆన్ వీల్స్‌లో భాగంగా శుక్రవారం అల్పాహారం అందించారు. క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు మాట్లాడుతూ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా నేటి వరకు 103 కార్యక్రమాలు వివిధ వార్డుల్లో,వివిధ గ్రామాల్లో పేద ప్రజలకు అందించామని తెలిపారు. చెరుకూరి శ్రీనివాసరావు లయన్స్‌క్లబ్‌కు అనేక సేవలు అందించారని తెలిపారు. మీల్స్ ఆన్ వీల్స్ 103వ రోజు వృద్ధాశ్రమంలో జరుపుకోవడం చాలా సంతోషకంగా ఉందని శ్రీనివాసరావు దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపూడి నారాయణరావు, గొల్లపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ పసుపులేటి మోహన్‌రావు, వృద్ధాశ్రమం నిర్వాహకులు విజయకుమారి, నర్సింహారావు పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపార అభివృద్ధి రూరల్ అవుట్‌లెట్లు చేపట్టాలి



*కల్లూరు, జూన్ 23, ప్రభాతవార్త*

తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్- డిఆర్‌డిఏ కల్లూరు ఉషోదయ మండల మహిళా సమైక్య నందు స్త్రీ శక్తి భవన్ నందు ఉషోదయ మండల మహిళా సమాఖ్య గ్రామ దీపికల నెలవారి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ రవికుమార్ హాజరై మాట్లాడుతూ మహిళా సంఘాల ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు ఉత్పాదక వనరులు పెంచుకుని సుస్థిరాభివృద్ధి చెందాలని బ్యాంక్ ఋణాలు అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మహిళా సంఘాల సభ్యులు, అన్ని గ్రామ సమాఖ్య సభ్యులకు తెలియపరచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఉపయోగించుకుని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం నిర్దేశించిన 988 గ్రూప్‌లకు 54 కోట్ల బ్యాంక్ లింకేజి ఋణాలను ఇప్పించాలని, సెర్ప్ ద్వారా జూన్ నెల వరకు రూ. 8 కోట్లు ఇప్పించాలని టార్గెట్ ప్రభుత్వ బ్యాంకుల ద్వారా నిర్దేశించింది. జీవనోపాదుల కొరకు గ్రామీణ ప్రాంతాల్లో మహిళల వ్యాపార అభివృద్ధి మెరుగుపరిచేందుకు మహిళలు వ్యాపార అభివృద్ధి రూరల్ అవుట్‌లెట్లు కార్యక్రమాలు చేపట్టాలని, అదే విధంగా పీఎంఎఫ్ఈ పథకాల ద్వారా లబ్ది పొందాలని, జీవనోపాధుల కొరకు మహిళలు వ్యాపార అభివృద్ధి, విద్యాభివృద్ధి కుటుంబ జీవనోపాధుల అభివృద్ధి, సుస్థిర అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండాలని కోరారు. అదే విధంగా 46 గ్రామ సమైక్యలు ఆడిట్ పూర్తి చేయటం జరిగిందని తెలిపారు. ఉషోదయ మండల మహిళా సమాఖ్య కల్లూరు మండలానికి సత్తుపల్లి సంక్షేమ సంబరాలు ఉత్తమ మండల సమైఖ్యలలో వారు స్వయం సహాయక సంఘాలు గ్రామ దీపికలు పాల్గొన్నారు. సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏపిఎం ఎం. వెంకట రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన బ్యాంక్ లింకేజి ఋణాలు, రికవరీ గురించి, పీఎం ఎఫ్ఎం రూరల్ అవుట్‌లెట్లు లక్ష్యం ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు పి. వెంకటేశ్వర్లు, సీహెచ్. శ్యామలాదేవి, వి. వెంకట్రావమ్మ, టి. రాజ్యలక్ష్మి, ఎస్తేరు ఆనందకుమారి, ఎస్‌కె. ఫాతిమా, జి. రాధా రుక్మిణి, అపర్ణ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీఎల్పీ నేత భట్టిని కలిసిన మాజీ మంత్రి సంభాని

*సత్తుపల్లి, జూన్ 23, ప్రభాతవార్త:*

మధిర నియోజకవర్గ శాసన సభ్యులు, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో అస్వస్థకు గురికావడంతో మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ భట్టిని సూర్యాపేట జిల్లా, ఉప్పాల్ పాడ్ గ్రామంలో శుక్రవారం కలుసుకొని ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంభాని త్వరగా కోల్కోవాలని ఆకాక్షించారు. అలాగే పీపులన్స మార్చ్ పాదయాత్ర నేటికి వందవ రోజుకి చేరుకోవడంతో శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు అబినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు భైరెడ్డి మనోహర్ రెడ్డి, స్టేట్ ఎస్సీ డిపిటీ కన్వీనర్ కొండూరు కిరణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ల అప్పారావు, దగ్గుల రఘుపతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్‌రెడ్డి, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొ్రపాటి సాల్మన్‌రాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, పెనుబల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెలికాని రాజబాబు, కల్లూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గా ప్రసాద్, తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు



కాపా సుధాకర్, నియోజకరవ్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు హలావత్ వెంకటేశ్వర్లు, సత్తుపల్లి టౌన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ, పెనుబల్లి మండల ఉపాధ్యక్షుడు వడ్లమూడి కృష్ణయ్య, దగ్గుల నాగిరెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట రాజేష్,, ఇజ్జగాని మధు, లక్ష్మారెడ్డి, పోతు రాజు, నరేంద్ర, చలపతి రెడ్డి, కేవీ. నాయుడు, సర్పంచ్ ప్రేమలత, బుచ్చాలు, జిల్లా నాయకులు హఫీజ్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు భానోతు వినోద, సూర్యనారాయణరెడ్డి, రాంబాబు, సైదులు, వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి కాంగ్రెస్‌లో చేరిక సభకు మూడు లక్షల మంది జన సమీకరణ

### క్యాంప్ ఇంఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి వెల్లడి



*తల్లాడ, జూన్ 23, ప్రభాతవార్త*

ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్న నేపథ్యంలో జులై 2వ తేదీన ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి 3 లక్షల మంది జన సమీకరణ చేసి విజయవంతం చేయాలని పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి, సత్తుపల్లి అభ్యర్థి కొండూరు సుధాకర్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం తల్లాడలో ఆ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఖమ్మం భారీ బహిరంగ సభ గతంలో ఎక్కడ ఎన్నడూ జరగని విధంగా చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, వారితో పాటు ఇతర పార్టీల నుంచి కలిసొచ్చే ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా ప్రజలందరి కోరిక మేరకు శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు తుళ్ళూరు బ్రహ్మయ్య, దగ్గుల రఘుపతిరెడ్డి, గొడుగునూరి లక్ష్మారెడ్డి, తుమ్మలపల్లి రమేష్, గణేశుల రవి, తూము వెంకట నారాయణ, ఎర్రి నరసింహారావు, సర్పంచ్ మాగంటి కృష్ణయ్య, పొట్టేటి బ్రహ్మారెడ్డి, పైడిపల్లి రవి, పగడాల లచ్చిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, ఇతర గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ



*సత్తుపల్లి, జూన్ 23, ప్రభాతవార్త:*

పట్టణంలోని వెంగళరావునగర్‌లో నిరుపేదలకు నిత్యవసర సరుకులను సీఐ టి. కరుణాకర్ పంపిణీ చేశారు. నవచైతన్య స్వచ్ఛంధ సేవా సంస్థ గత కొన్నేళ్లుగా నిరుపేదలకుక సేవలందిస్తూ వస్తున్న సంస్థ శుక్రవారం వెంగళరావునగర్ రెండవ విడతలో నిరుపేదలకు ఆ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు తోట కిరణ్, నర్సింహారెడ్డిల ఆధ్వర్యంలో సీఐ నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. స్వచ్ఛంధ సేవా సంస్థ గత కొంత కాలంగా పేదలకు సేవలందిస్తున్నారని కొనియడుతూ అభినందించారు. 10వ వార్డులో సుమారు 260 మంది నిరుపేద కుటుంబాలకు హైదరాబాదుకు చెందిన అస్రి సొసైటీ నవచైతన్య స్వచ్ఛంధ సంస్థ సమన్వయ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వమించినట్లు ఆ సంస్థ. అధ్యక్ష, కార్యదర్శులు తోట కిరణ్, నర్సింహారెడ్డి లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్‌లు మాది రాజు పుల్లారావు, గాదె నాగు, పాలకొల్లు శ్రీనివాసరావు, రాగం శ్రీను, గంధం వీరస్వామి,దయాకర్, నీలాద్రి, యేసు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జి థాక్రేని కలిసిన డా. మట్టా, నున్నా

*సత్తుపల్లి, జూన్ 23, ప్రభాతవార్త:*

తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి మాణిక్‌రావు థాక్రేని కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి నేతృత్వంలో ఏఐసిసి కార్యాలయంలో శుక్రవారం జిల్లా కాంగ్రెస్ నాయకుల డాక్టర్ మట్టా దయానంద్, నున్నా రామకృష్ణలు మర్యాధ పూర్వకంగా కలిశారు. ఖమ్మం జిల్లాలో జరుగుతున్న రాజకీయ పరిణామాల గురించి తెలిపారు. రానున్న ఎన్నికలో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ 10 కి 10 స్థానాలు గెలుస్తామని పార్టీ నేతలకు వివరించారు. వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరావత్ రాంమ్మూర్తి నాయక్, కాంగ్రెస్ నాయకులు ఎండి, ముస్తఫా, ఇమ్మినేని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## నవోదయలో 13 సీట్లు సాధించిన బాలాజి విద్యార్థులు



*కల్లూరు, జూన్ 23, ప్రభాతవార్త*

ఇటీవల ప్రకటించిన నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాలలో బాలాజి స్కూల్ నుండి 13 మంది విద్యార్థులు సీట్లు సాధించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 80 సీట్లకు గాను 13 సీట్లను బాలాజి స్కూల్ విద్యార్థులు సాధించటం పట్ల కరస్పాండెంట్ వలసాల బాలాజి, హెచ్‌ఎం. నరేంద్రకుమార్, కె. స్వరూప, కిరణ్‌లు హర్షం వ్యక్తం చేశారు. బి. రుత్విక, ఏ. తనీష్, టి. బేవన్ భార్గవ్, ఎం. గౌతమ్, ఎం. ప్రణవ్ సాత్విక్, పి. పవన్, ఎం. నాగచైతన్య, పి. అలెంజో, బి. శాంసన్, ఎం. సాత్విక్, బి. శర్మేందర్ నాయక్, ఎస్. ప్రియతమ్, ఎస్. సుదీప్‌లు సీట్లు సాధించారు.

## బోనాలు ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక



*సత్తుపల్లి, జూన్ 23, ప్రభాతవార్త:*

బోనాలు ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక అని బెస్ట్ ఆర్టిస్టు గ్రహీత నేదునూరి సరిత కుమారి అన్నారు. తెలంగణ కుమ్మర్ల గోల్కొండ బోనాల ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గోల్కొండలో శ్రీ శ్రీ శ్రీ జగధామిభిక అమ్మవారికి బోనం, దూపం, దీప, నైవేధ్యాలను సమర్పించడం జరిగింది. తెలంగాణ కుమ్మర గోల్కొండ బోనాల ఉత్సవ సమితి నిర్వహించిన కుమ్మర్ల తొలి బోనాల జాతరలో భోనమెత్తిన తెలంగాణ కుమ్మరి సంఘం 880/2014 రాష్ట్రశాఖ అధ్యక్షులు నేదునూరి కనకయ్య సతీమణి బెస్ట్ ఆర్టీస్టు అవార్డు గ్రహీత నేదునూరి సరిత కుమారి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే కుమ్మర తొలి బోనాల పండుగ సమాజంలో ఆధ్యాత్మికకక చైతన్యానికి ప్రతీక అని, అమ్మవారి స్పూర్తితో మహిళలు అన్ని రంగాలలో రాణిచేలా శక్తి యుక్తిలు సంతరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కుమ్మరి సంఘం 880/2014 రాష్ట్ర అధ్యక్షుల నేదునూరి కనకయ్య తెలంగాణ కుమ్మర్ల గోల్కొండ బోనాల ఉత్సవ సమితి కమిటీ ప్రధాన కార్యదర్శి కొల్లూరు అనీల్ కుమార్, సహాయ కార్యదర్శి కాకుకారం శంకర్, ఉత్సవ సమితి కమిటీ ప్రధాన కార్యదర్శి కొల్లూరు అనీల్ కుమార్,సహాయ కార్యదర్శి కాకుకారం శంకర్, ఉత్సవ సమితి చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారి, జాయింట్ సెక్రటరీ, ఆర్గనైజర్ విజయ్ కుమార్, సిహెచ్. ప్రేమ్ కుమార్, దామ సత్యానారాయణ, రామచందర్, ఎట్టయ్య, కాకులారం కృష్ణ తితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లా సమగ్ర అభివృద్ధికి పునాదులు



*ఖమ్మం (రూరల్), ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వ నిధులతో ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధికి పునాదులు పడుతున్నాయని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలో సహచర బీజేపీ నాయకులతో కలిసి 9సంవత్సరాల నరేంద్రమోడీ సంక్షేమ పథకాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని పంచే కార్యక్రమంలో పాల్గొన్న శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.... ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అభివృద్ధికి పెద్దఎత్తున నిధులను నరేంద్రమోడీ ప్రభుత్వం విడుదల చేసిందని సూర్యాపేట దేవరపల్లి జాతీయ రహదారి కొరివి కోదాడ జాతీయ రహదారి ఖమ్మం జిల్లా మీదుగా వెళ్ళే రాయపూర్ ఇబ్రహీంపట్నం రహదారి నూతనంగా నిర్మించబోతున్న నాగపూర్, అమరావతి జాతీయ రహదారులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్న ఘనత నరేంద్రమోడీ ప్రభ/త్వానిదేనన్నారు. సింగరేణి సత్తుపల్లి రైల్వే మార్గం బుగ్గపాడులో ఫుడ్ పార్క్ నిర్మాణం కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయన్నారు. దక్షిణ అయోధ్యగా పిలుచుకునే భద్రాచలానికి కేసీఆర్ ఒక్క రూపాయి కేటాయించిన పాపాన పోలేదన్నారు. కేంద్ర పర్యాటక సాంస్కృతిక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మంత్రివర్యులు కిషన్‌రెడ్డి చొరవతో ప్రసాద్ స్కీం కింద రూ. 45కోట్లు భద్రాచలం ఆలయ అభివృద్ధికి విడుదల వచేసిన ఘనత నరేంద్రమోడీ ప్రభుత్వాన్నిదే అన్నారు. ఖమ్మం నగరంలో అమృత పథకం కింద విడుదలైన నిధులతో ఖమ్మం సుందరీకరణ అభివృద్ధి జరుగుతున్నదన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులు విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయించిందనే విషయం మీద ఏ బహిరంగ వేదిక మీదనైనా చర్చించడానికి సిద్దంగా ఉన్నానని శ్రీధర్‌రెడ్డి తెలిపారు. నిదులు, నీళ్ళు, నియామకాల ఆకాంక్షలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నియొంతృత్వ కుటుంబాల సాగుతున్నదని తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ద్వారా డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు అవుతుందని, తద్వారా జిల్లాను మరింత సమగ్రంగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని శ్రీధర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని గతంలో ఓట్లు వేసి గెలిపించిన కాంగ్రెస్ శాసన సభ్యులు టీఆర్ఎస్ గూటికే చేరిన విషయాన్ని, ప్రజలు మరిచిపోలేదని కేసీఆర్ నియంతృత్వాన్ని ప్రశ్నించగలిగినటువంటి సత్తా భారతీయ జనతా పార్టీకి మాత్రమే ఉన్నదని ప్రజలు విశ్వసిస్తున్నారని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమని శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నూకల రామ్మోహన్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత, ఉపేందర్‌గౌడ్, బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్షుడు మండల ప్రధాన కార్యదర్శి కొమరాబత్తిని వెంకన్న, ఉపేందర్‌రెడ్డి, మధు, సురేష్ నాయక్, ఉపేందర్‌రెడ్డి, దాసు తదితరులు పాల్గొన్నారు.




## కాపు కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి



*నేలకొండపల్లి, జూన్ 23 ప్రభాతవార్త:*

మున్నూరు కాపు కులస్తుల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కాపు కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని మున్నూరు కాపు సంఘం పాలేరు నియోజకవర్గం అధ్యక్షుడు మారిశెట్టి వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ దార ప్రసాదుకు మున్నూరు కాపు సంఘం పాలేరు నియోజకవర్గం అధ్యక్షుడు మారిశెట్టి వెంకటేశ్వరరావు నాయకత్వంలో మున్నూరు కాపు కులస్తులు వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా మారిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మందికి పైగా మున్నూరు కాపు కులస్తులు ఉన్నారని ఆయన చెప్పారు. మున్నూరు కాపు కులస్తులకు బిసిబంధు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు సాగి నగేష్, మండల మున్నూరు కాపు సంఘం నాయకులు దేగల నర్సింహారావు, అన్నం నాగేశ్వరరావు, చిట్టెంశెట్టి ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి: కొండా సైదులు



*గరిడేపల్లి, జూన్ 23 ప్రభాతవార్త*

మండలంలోని జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు కెటాయించాలని మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొండ సైదులుగౌడ్ కోరారు. గరిడేపల్లిలో శుక్రవారం ఆయన విలేక రులతో మాట్లా డుతు మండలంలో ఎలాంటి వేతనాలు లేకుండా ఎంతోకాలం నుంచి జర్నలిస్టులుగా పని చేస్తున్నారని తెలిపారు. సామాజిక సేవ అందించే భాగంలో జర్నలిస్టు వృత్తిని ఎంచుకుని పని చేస్తున్నారని తెలిపారు. ఈవృత్తిపై ఇష్టంతో ఎంతో మంది జర్నలిస్టుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిరంతరం పనిచే స్తున్నారని తెలిపారు. హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానం పూడి సైదిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని హుజుర్‌నగర్‌లో ఇటివల జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు కెటాయించిన విధంగానే మండలంలో పనిచేస్తున్న విలేకరులకు ఇళ్ల స్థలాలను కెటాయించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3లక్షల రూపాయల పథకాన్ని అందించాలని ఆయన కోరారు. మండలంలో అవసరమైన ప్రభుత్వ భూమి లభ్యంకాని పక్షంలో నియోజకవర్గమైన హుజూర్ నగర్‌లో అందరికి ఒకేచోట ఇండ్ల స్థలాలను కెటాయించి జర్నలి స్టు కాలనీగా నామకరణం చేయాలని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కడలేని విధంగా హుజుర్ నగర్‌లో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కెటాయించి అందరికి ఆదర్శంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి నిలవడం ఎంతో అభినందనీయమన్నారు. జర్నలిస్టుల ఇబ్బందు లను, కష్టాలను, సమస్యలను గుర్తించి ఎమ్మెల్యే వారికి అండగా నిలిచేందుకు ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ముచ్చర్ల గోపాలకృష్ణ, తాటికొండ లక్ష్మణ్, మేకపోతుల వెంకటే శ్వర్లుగౌడ్, నట్టె కోటేశ్వరరావు, ఎల్లావుల వెంకటేష్, కడారి వెంకటేశ్వర్లు, కొలిపాక జగదీష్, చాగంటి వీరయ్య, రావుల వెంకన్న, శివ, బరిగెల విజయ్‌కుమార్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి నేతల ఇంటింటి ప్రచారం

*నేలకొండపల్లి, జూన్ 23 ప్రభాతవార్త:*



మహజన్ సంప్కర్ అభియాన్‌లో భాగంగా శుక్రవారం నేలకొండపలి ్ల నందు బిజేపి మైనార్టీమోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, శక్తి కేంద్రం ఇంచార్జ్ షేక్.షరీఫుద్దీన్, బూత్ అధ్యక్షుడు సోడెపొంగు వీరస్వామి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసారు. గ్రామంలోని వివిద వార్డులతో పాటు 255 పోలింగ్ బూత్ పరిధిలోని ప్రజలను వారు కల్సి ప్రధానమంత్రి నరేంద్రమోడి కేంద్ర బిజేపి ప్రభుత్వం తొమ్మిదేళ్ళ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి కరపత్రాలను అందచేసారు. అలాగే, బోదులబండ గ్రామం నందు మండల బిజేపి మైనార్టీమోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్ ఆధ్వర్యంలో బిజేపి శ్రేణులు ఇంటింటింకి తిరిగి బిజేపి ప్రభుత్వం హయంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు బూర రామకృష్ణ, శ్రీకాంత్, నరేష్, గోపి, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపా చట్టాన్ని రద్దు చేయాలి

*కోదాడ టౌన్, జూన్ 23 ప్రభాతవార్త*



ప్రభుత్వ, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించే వారిని, ఉద్యమాలు చేసే వారిని కేసులు పెట్టి జైళ్లో చిత్రహింసలు పెడుతున్న ఉపా చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని పలువురు అఖిలపక్ష, ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామా రావు అధ్యక్షతన పబ్లిక్ క్లబ్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. ప్రభుత్వ పాలనపై ప్రశ్నించే వారిని, ప్రజా స్వామ్య వాదులను, మేధావులను దేశద్రోహం కేసులు పెట్టే దుర్మార్గమైన ఉపా చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా ఉపా చట్టంపై అరెస్టు చేసిన వారందరినీ వెంటనే భేషరతుగా విడుదల చేయాలన్నారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో ప్రజాస్వామిక వాదులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఉపా చట్టం రద్దుకై పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ముత్తవరపు పాండురంగారావు, పార సీతయ్య, వక్కవంతుల కోటేశ్వరరావు, ప్రసాద్, బంగారు నాగమణి, తోట రంగారావు, మేకల శ్రీనివాసరావు, పిల్లుట్ల శ్రీనివాస్, రాయపూడి చిన్ని, ముత్తినేని సైదేశ్వర రావు, ముత్యాలు, నంబూరి సూర్యం, నరసింహరావు, రాఘవ రెడ్డి, ఉప్పగండ్ల శ్రీను, నాగేందర్‌రెడ్డి, ముత్తవరపు రామారావు పాల్గొన్నారు.

## ిటిడిపి రాష్ట బిసిసెల్ ఉపాధ్యక్షుడుగా హనమంతరావు బాధ్యతలు

*నేలకొండపల్లి, జూన్ 23 ప్రభాతవార్త:*



టిటిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడుగా బైరవునిపలి ్ల గ్రామంకు చెందిన నూక హనుమంతరావు శుక్రవారం హైదరాబాద్‌లోని ఎన్‌టిఆర్ భవన్ నందు

పదవీ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. టిటిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడుగా నూక హనుమంతరావు పదవీ ప్రమాణ స్వీకారం చేయడం పట్ల మండల టిటిడిపి నాయకులు తీగ వెంకటేశ్వర్లు, గుండు శ్రీనివాసరావు, కోలేటి మస్తాన్‌రావు, గోపీనాధ్ తదితరులు తమ హర్షం ప్రకటించారు.

## పట్టణ నూతన సీఐగా రాము

*కోదాడ రూరల్, జూన్ 23 ప్రభాతవార్త*

కోదాడ పట్టణ నూతన సీఐగా హైద్రాబాద్ నుండి బదిలీపై వచ్చిన రాము శుక్రవారం భాద్యతలు తీసుకున్నారు. కాగా త్రిశక్తి శాంభవి పీఠం అధిపతి, దేవీ ఉపాసకులు, ప్రముఖ వేదపండితులు విష్ణుబొట్ల హరిప్రసాద్ శర్మ వేద మంత్రోచ్చరణాలతో దుర్గామాత అమ్మవారి వద్ద ప్రత్యేక పూజా కార్య క్రమాలు జరిపిన కంకణాలు కట్టి అమ్మవారి ఆశీస్సులు వారికి ఎల్లవేళలా ఉండాలని వేద ఆశీర వ్చనాలు అందించి దీవించారు.

# పోషకాహారలోపాన్ని అధిగమిస్తేనే సంపూర్ణ ఆరోగ్యం



**భద్రాచలం, ప్రభాతవార్త :**
కొండరెడ్లు, ఇతర ఆదివాసీ తరగతుల ప్రజలలో పోహకాహారలోపాన్ని అధిగమించడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని జాతీయ పోషకాహార సంస్థ డిప్యూటీ డైరెక్టర్ డా.జే.శ్రీనివాసరావు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు అన్నారు. శుక్రవారం రాష్ట్ర గవర్నర్ డా.తమిళసై సౌందరాజన్ ఆదేశాలనుసారం కొండారెడ్డిలో ఉన్న పోషకాహారం లోపం వాటిని అధిగమించే అంశాలపై అధ్యయనం చేయడానికి పలువురు సభ్యులతో కూడిన బృందం గోగులపూడి గ్రామం, అశ్వారావుపేట మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గవర్నర్ తమిళసై కొండరెడ్లు, గిరిజనుల గల రెండు గ్రామాలను దత్తత తీసుకుని వారికి కావాల్సిన సదుపాయాలను కల్పించడంలో భాగంగా ప్రధానంగా వారు ఆరోగ్యంపై దృష్టి సారించారు. మిగతా జనాభాతో పోల్చుకుంటే కొండారెడ్డి గిరిజనులతో పోషకాహార లోపం ఎక్కువగా ఉందని అన్నారు. ఈ సమస్యలు అధిగమించడం కోసం నాగర్ కర్నూల్ భద్రాద్రికొత్తగూడెం, అదిలాబాద్ జిల్లాలో ఆరు గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఆయా జిల్లాలో రక్త హీనత శాతం అధికంగా ఉందని, అన్నారు. ముఖ్యంగా గిరిజనులలో సహజంగా దొరికే అటవీ ఫలాలను తింటూ ఉంటారని, వాటిలో అధిక పోషకాలు ఉంటాయని, గిరిజనులు ఎక్కువగా వాడే ఇప్ప పువ్వులో అనేక రకాల పోషకాలు ఉంటాయని, ఇది ఎంతో వారికి ఉపయోగపడుతుందని వారు అన్నారు. అందుకోసం ఇప్ప పువ్వుతో కూడిన పోషకాలు లభించే లడ్డూలను తయారు చేసి వారికి అందిస్తున్నామని, ఇప్పపువ్వులో ప్రోటీన్, క్యార్షియం, ఐరన్, విటమిన్లు అదికంగా ఉంటాయని, దీని ద్వారా ఇంతవరకు పోషకాహార లోపాన్ని అధిగమనించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డిప్యూటీ డైరెక్టర్, ఫుడ్ కెమిస్ట్రీ డివిజన్ డా.జే.శ్రీనివాసరావు, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు జీ.రాజారెడ్డి, వై.సూర్యనారాయణ, డా.భానుప్రసాద్, బ్లడ్ బ్యాంకు ఇంచార్జ్ కే.రవికుమార్, గుమ్మడివల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా.టీ.మధురిక, వారి సిబ్బంది గోగులపుడి సర్పంచ్ కే.భూలక్ష్మీ, వార్డుమెంబర్ జీ.మంగిరెడ్డి, బాబురెడ్డి, గ్రామప్రజలు పాల్గొన్నారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం



**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషే కం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## దుమ్ముగూడెం జూనియర్ కళాశాలను పరిశీలించిన అడ్వకేట్ బృందం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ, హైద్రాబాద్ హై కోర్టు ఆదేశాలతో భద్రాచలం జడ్జీ ఆధ్వర్యంలో అడ్వకేట్ బృందం దుమ్ముగూడెం జూనియర్ కళాశాలను శుక్రవారం సందర్శించి కళాశాలలోని విద్యార్థులకు కల్పించిన మౌళిక సదుపాయాలను పరిశీలించారు. హై కోర్టు ఆదేశాలతో రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలుర, బాలికలకు టాయిలెట్‌లు, మౌళిక సదుపాయాల కల్పన విషయమై నివేదికలు పంపాలని ఆదేశాలు జారీ చేయడంతో అడ్వకేట్ బృందం కళాశాల లోని టాయిలెట్‌లు, మంచినీటి సదు పాయాల విషయమై పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కొండపల్లి మహేశ్వరరావు, పేరాల నాగరాజు, కోర్టు సూపరింటెండెంట్ రామచంద్రరావు, ప్రిన్సిపల్ ఎల్. వెంకటేశ్వర్లు, పీ.సత్య నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



## దరఖాస్తుదారులు అభ్యంతరాలను తెలపండి

**-ఐటిడీఏ పీవో గౌతమ్‌పోట్రు**



**భద్రాచలం ప్రభాతవార్త:**
2023-24 విద్యా సంవత్సరమునకు గాను ఖమ్మం రీజియన్‌లో గల గిరిజన గురుకల ఏకలవ్య మోడల్ గిరిజన విద్యాలయాలతో స్విపింగ్, శానిటేషన్, వంట, క్యాటరింగ్ పోస్టులు(పొరుగు సేవల) ఖాళీల కొరకు స్వీకరించిన అభ్యర్థులు దరఖాస్తులు మెరిట్ జాబితా నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారం గౌతం పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. గత 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, దానికి సంబంధించిన తాత్కాలిక మెరిట్ జాబితాను ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రాంతీయ సమన్వయ అధికారి, ఖమ్మం రీజియన్ వారి కార్యాలయం, ఐటీడీఏ భద్రాచలం వద్ద నోటీసు బోర్డులో ప్రదర్శితమై అందుబాటులో ఉంచడం జరిగిందని ఆయన అన్నారు. కావున దరఖాస్తు చేసిన అభ్యర్థులు ఏమైనా అభ్యంతరములు ఉన్నట్లయితే ఆయా తేదీలలో ప్రాంతీయ సమన్వయ అధికారి, ఖమ్మం వారి కార్యాలయం వద్ద కార్యాలయ పనివేళలలో మాత్రమే సమర్పించాలని, ఈ విషాయాన్ని దరఖాస్తు చేసిన అభ్యర్థులు గమనించగలరని, ఈ అశకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

## అదృశ్యమైన బాలుడిని తల్లికి అప్పగించిన పోలీసులు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలం చిన్నబండిరేవు గ్రామంలో ఈ నెల 17వ తేదీన మతిస్థిమితం లేక కనపబడకుండా పోయిన గుండెబోయిన జగదీష్ అనే బాలుడి ఆచూకీని దుమ్ముగూడెం పోలీసులు కనుగొని బాలుడి తల్లి అవిలమ్మకు శుక్రవారం అప్పగించారు. మతిస్థిమితం లేక తప్పిపోయిన బాలుడు జగదీష్ విషయమై కుటుంబసభ్యులు దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్ ఆదేశాల మేరకు పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి బాలుడి ఆచూకీ కోసం వెతకసాగారు. ఇదిలా ఉండగా శుక్రవారం కొత్తగూడెం పట్టణంలో బాలుడి ఆచూకీని కనుగొని దుమ్ముగూడెం పోలీసుస్టేషన్‌కు తీసుకువచ్చారు. బాలుడు దొరికిన సమాచారాన్ని కుటుంబసభ్యులకు తెలపగా బాలుడిని తల్లి అవిలమ్మకు బాలుడిని అప్పగించారు. తప్పిపోయిన తమ కుమారుడిని అప్పగించిన పోలీసులకు బాలుడి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా :
కొణిజర్ల, ఇల్లందు టౌన్
కూసుమంచి, ఏన్కూర్
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364